తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 1 అక్టోబర్ 2024 | పేజీలు : 20







# తెలంగాణలో టార్గెట్ సీఎం ఆపరేషన్ స్టార్ట్ అయిందా?

## అప్పట్లో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్

## రైతును ఆదుకునే నాథుడే కరువు

## మూసీ సుందరీకరణ అంటూ కొత్త డ్రామాలు మొదలు

## సీఎం రేవంత్‌నే దోషిగా నిలబెడుతున్న కాంగ్రెస్ నేతలు

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణలో బీజేపీ టార్గెట్ సీఎం రేవంత్ ఆపరేషన్‌ను స్టార్ట్ చేసిందా? అన్నట్లు ఉన్నాయి పరిస్థితులు. అనేక అంశాలకు సంబంధించి బీజేపీ నేతలు ముఖ్యంగా రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తుండటమే ఇందుకు కారణం. హైడ్రా, మూసీ సుందరీకరణ, రైతు రుణమాఫీ ఇలా మరెన్నో అంశాల్లో సీఎం రేవంత్‌నే దోషిగా నిలబెడుతున్న కాంగ్రెస్ నేతలు. మొన్నటి వరకు హైడ్రా, మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు ఈటెల రాజేందర్, బండిసంజయ్ మండిపడ్డారు. కాగా సోమవారం తెలంగాణ రైతుల సమస్యలను ఉద్దేశించి ఎంపీ ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు సీఎంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల విషయంలో అన్న దశల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నోరునొచ్చకుండా హామీలు ఇచ్చిన రేవంత్ వాటి అమలు విషయంలో మాత్రం తాత్సారం చేస్తున్నారని, కొన్నింటిని నామమాత్రంగానే అమలు చేశారని అన్నారు. వాటిలో రైతు రుణమాఫీ కూడా ఒకటి అని, ఇప్పటికి కూడా సగానికి పైగా లబ్ధిదారులకు రుణమాఫీ కాలేదని, ఏంటని అడిగితే మీ రుణం రూ.2 లక్షలు పైబడి ఉందని, ముందు ఆ పైమొత్తాన్ని రైతులు చెల్లిస్తే మిగిలిన రూ.2 లక్షలను - మిగతా2లో

# ఫ్యామిలీడిజిటల్ కార్డులపై 3 నుంచి క్షేత్ర స్థాయి పరిశీలన

- రాష్ట్రవ్యాప్తంగా 238 ప్రాంతాల్లో 5రోజుల పాటు సాగనున్న ప్రక్రియ
- పట్టణ,నగర ప్రాంతాల్లో జనాభా ఆధారంగా ఎక్కువ టీమ్‌లు
- కుటుంబ ఫొటో దిగడం ఆప్షన్ మాత్రమే!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న ప్రక్రియను సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఒక వేళ పూర్తిగా పట్టణ,నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు, డివిజన్లు, పూర్తిగా గ్రామీణ - మిగతా2లో



# తెలంగాణలో టార్గెట్ సీఎం ఆపరేషన్ స్టార్ట్ అయిందా?

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వెంటనే మాఫీ చేస్తుందనడం విడ్డూరంగా ఉందని బీజేపీ నేతలు విమర్శించారు.

అప్పట్లో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్

పదేళ్లపాటు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రైతులను కేసీఆర్ మోసం చేశారు. దాని వల్ల ఎందరో అన్నదాతలు అసువులు బాశారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథాలో నడుస్తోంది. ఎన్నికల ముందు రైతులపై వరాల జల్లు కురిపించిన రేవంత్ సీఎం పీఠం అధిష్టించిన తర్వాత రైతులను పట్టించుకోవడం మానేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ సర్కార్ పూర్తిస్థాయిలో విఫలమైంది. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అపఖ్యాతి మూటగట్టుకుందే కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే అంతకు మించిన అపఖ్యాతిని మూట గట్టుకుంది. ఎవరు ఏంచేసినా రైతులకు న్యాయం జరగాలి అని రఘునందనరావు కోరారు.

మూసీ సుందరీకరణ అంటూ కొత్త డ్రామాలు మొదలు

ఇందిరా పార్క్ దగ్గర బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో రఘునందన రావు

ఈ మేరకు విమర్శలు చేశారు.

ఈ సందర్భంగానే తాజాగా సీఎం రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారని అన్నారు. తెలంగాణ రైతుల సమస్యలను తీర్చే సామర్థ్యం ఒక్క బీజేపీకే ఉందని ఆయన చెప్పారు.

### రైతును ఆదుకునే నాథుడే కరువు

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులను నమ్మించి మోసగించిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ధ్వజమెత్తారు.

ఈ సందర్భంగానే కేసీఆర్ సీఎం రేవంత్‌నే దోషిగా నిలబెడుతున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రారని, సీఎం రేవంత్ రెడ్డి పేదల ఇళ్లనే కూలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు బీజేపీ ఎంపీ.

రేవంత్ పాలనలో ముస్లింలను ఒకలా హిందువులను ఒకలా చూస్తున్నారని, హైడ్రా పేరుతో మొదలు పెట్టిన అన్యాయపు కూల్చివేతల్లో కూడా హిందువులే టార్గెట్‌గా మారుతున్నారని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం రైతు రుణమాఫీ లేదు, రైతు భరోసా లేదు, బోనస్ ముచ్చటే లేదని, అసలు ప్రజలకు ప్రశాంతతే కరువైందంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా రైతుల బతుకుల్లో వెలుగు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు అవుతున్నా ఇప్పటికీ రైతు ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయని, పంట నష్టం జరిగినా పట్టించుకునే నాథుడే లేకపోవడం ఇందుకొక కారణమని అరవింద్ ఆరోపించారు. తెలంగాణను కేసీఆర్ నట్టేట ముంచారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారి పది నెలలు ముగుస్తున్నా ఇప్పటి వరకు అగ్రికల్చర్ పాలసీని ఎందుకు తీసుకురాలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్. మాజీ మంత్రి కేటీఆర్‌కు అల్లం, పసుపుకు కూడా తేడా తెలియదని, ఆయన లాగే వరి పంట మాత్రమే వేసుకునే దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని తీసుకొచ్చారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు ఆయన. రైతుల సమస్యలను నెరవేర్చడానికి ఈ ప్రభుత్వం ఇసుమంతైనా ప్రయత్నం చేస్తుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం సమయంలో కనిపించిన రైతు సమస్యలు అధికారం వచ్చిన తర్వాత కాంగ్రెస్‌కు ఎందుకు కనిపించడం లేదు? అని నిలదీశారు. వీటన్నింటికీ సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### బీజేపీ టార్గెట్ సీఎం రేవంత్?

బీజేపీ నేతలు ఒక్కొక్కరిగా ఒక్కో అంశంపై సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయడం ఏదో ఆపరేషన్‌లా అనిపిస్తోందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రైతు సమస్యలు, హైడ్రా కూల్చివేతలు ఏదైనా సమస్యల గురించి సదరు నేతలు ఆయా శాఖల మంత్రులకు ఎందుకు ప్రశ్నించడం లేదని, బీజేపీ నేతలు తమ వేళ్లను నేరుగా సీఎం రేవంత్ వైపే ఎందుకు చూపుతున్నారని కూడా విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంలో వివిధ శాఖలు, వాటికి మంత్రులు ఉన్నా కూడా అన్ని ప్రశ్నలకు, సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డే పరిష్కారం చూపాలన్నట్లు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని, అది సరైన పద్ధతి కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అలాగని తాము ప్రభుత్వానికి మద్దతు తెలపడం లేదని, వేయాల్సిన ప్రశ్న సరిగా, సరైన వ్యక్తికి వేయాలని చెప్తున్నామంతే అని వారు వివరిస్తున్నారు.

## ఫ్యామిలీడిజిటల్ కార్డులపై 3 నుంచి క్షేత్ర స్థాయి పరిశీలన

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో మొత్తంగా 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వార్డులు, డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు, సేకరించే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్న గ్రామాలు,వార్డులు,డివిజన్ల ఎంపిక పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు. పైలెట్ ప్రాజెక్టును ఎన్ని రోజుల పాటు చేపడతారని సీఎం ప్రశ్నించారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా సమ్మతిస్తే కుటుంబం ఫోటో తీయాలని, అదో ఆప్షనల్ గా ఉండాలని, కుటుంబం సమ్మతి లేకుంటే ఆ ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు ఉన్న నోడల్ అధికారులు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయాలని అప్పుడే పకడ్బందీగా కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛను,స్వయం సహాయక సంఘాలు,రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని పైలెట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతో పాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతి చెందిన వారిని తొలగించడం చేస్తామని అధికారులు వివరించారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని హెచ్చరించారు. పైలెట్ ప్రాజెక్టుతో బయటకు వచ్చిన సానుకూలతలు, ఎదురైన ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ నివేదికపై చర్చించి లోపాలను పరిహరించిన అనంతర పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కనిపించనున్న రింగ్ ఆఫ్ ఫైర్

**హైదరాబాద్ :** భూమి, సూర్యుని మధ్య చంద్రుడు వెళ్ళినప్పుడు సూర్య గ్రహణం ఏర్పడుతుంది. ఈ సమయంలో సూర్యుడు పూర్తిగా కానీ పాక్షికంగా కానీ భూమికి కనిపించదు. ఈ ఖగోళ ఘటనను సూర్యగ్రహణం అని అంటారు. ఈ ఏడాది(2024) రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఈ ఏడాదికి ఇదే చివరి సూర్యగ్రహణం కూడా. సూర్యగ్రహణం ఏర్పడినప్పుడల్లా ఆకాశంలో కొన్ని అరుదైన దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి. వీటిలో రింగ్ ఆఫ్ ఫైర్ కూడా ఒకటి. ఈసారి కూడా సూర్యగ్రహణం సమయంలో సూర్యుడు చుట్టూ అగ్ని వలయంలా కనిపించనుంది. ఈ అరుదైన దృశ్యం భారతదేశంలో కూడా కనిపిస్తుందో లేదో తెలుసుకుందాం.సూర్యగ్రహణం గురించి మాట్లాడుతే మొత్తం 3 రకాలు ఉన్నాయి. మొదటి సూర్యగ్రహణాన్ని సంపూర్ణ సూర్య గ్రహణం అంటారు. సంపూర్ణ సూర్యగ్రహణంలో చంద్రుడు భూమిని పూర్తిగా కప్పేస్తాడు. ఈ సమయంలో చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉంటాడు. భూమిపై సూర్యుడి వెలుగు పడకుండా చంద్రుడు కప్పెయ్యడంతో పూర్తి అంధకారం కమ్ముకుంటుంది.రెండవ గ్రహణాన్ని పాక్షిక సూర్యగ్రహణం అంటారు. ఇందులో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కవర్ చేయడు. చంద్రుడి నీడ సూర్యుడిలోని కొంత భాగాన్ని కప్పి ఉంచితే సూర్యుడి నీడ పాక్షికంగా భూమిపై పడుతుంది. ఈ పరిస్థితిని పాక్షిక సూర్యగ్రహణం అంటారు.ఈ సమయంలో సూర్యుడి కొంత భాగమే కనిపిస్తుంది. మిగతా భాగం నల్లగా ఉంటుంది.మూడవ సూర్యగ్రహణాన్ని వార్షిక సూర్యగ్రహణం అంటారు. ఇందులో చంద్రుడు సూర్యుడికి, భూమికి మధ్య చాలా దూరంలో వెళతాడు. చంద్రుని స్పష్టమైన వ్యాసం సూర్యుని కంటే తక్కువగా ఉన్నప్పుడు వార్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుందివార్షిక సూర్యగ్రహణం సమయంలో చంద్రుని నీడ సూర్యునిపై పడినప్పుడు రింగ్ ఆకారంలో దృశ్యం కనిపిస్తుంది. దీని కాంతి చాలా ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది. సైన్స్ భాషలో దీనిని యాన్యులర్ సోలార్ ఎక్లిప్స్ అని కూడా అంటారు. అయితే ప్రతి గ్రహణంలోనూ ఈ దృశ్యం కనిపించాల్సిన అవసరం లేదు. ఒక్కోసారి ఇలాంటి అరుదైన దృశ్యం ఏడాదికి ఒకసారి కనిపిస్తూ ఉంటుంది. ప్రజలు కూడా ఈ దృశ్యాన్ని ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## హైదరాబాద్‌లో ముజ్రా పార్టీ

**హైదరాబాద్ :** టాస్క్ ఫోర్స్ పోలీసులు హైదరాబాద్ నగరంలో ముజ్రా పార్టీని భగ్నం చేశారు. మొత్తం 12 మందిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నలుగురు ట్రాన్స్‌జెండర్ యువతులు, 8 మంది యువకులు ఉన్నారని తెలిపారు. పాతబస్తీ బండ్లగూడలో ముజ్రా పార్టీ జరుగుతుందని సౌత్ జోన్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ టీమ్ కు సమాచారం అందింది. బండ్లగూడ గౌస్‌నగర్‌లోని లేక్‌వ్యూ హిల్స్‌లో ఓ ఫ్లాట్ లో గుట్టు చప్పుడు కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు ప్లాన్ చేశారు నిర్వాహకులు. ముజ్రా పార్టీ నిర్వహించి, అందులో అశ్లీల నృత్యాలు చేపిస్తున్నారు. సాధారణంగా ఇతర రాష్ట్రాల నుంచి యువతలను రప్పించి ఇలాంటివి చేస్తుంటారు. లేకపోతే డబ్బు కోసం ఆశచూపి స్థానిక యువతులను, జిల్లాల నుంచి సిటీకి వచ్చే యువతులతో ఇలాంటివి చేపిస్తారు. కానీ ఇక్కడ జరిగింది వెరైటీ. ట్రాన్స్ జెండర్లతో అసభ్యకరమైన నృత్యాలు వేపిస్తుండగా, యువకులు వారితో కలిసి చిందులు వేస్తూ ఎంజాయ్ చేయసాగారు.పెద్దగా సౌండ్ పెట్టుకుని, తమకు ఇష్టంవచ్చినట్లుగా నిర్వాహకులు ముజ్రా పార్టీకి ప్లాన్ చేశారు. సరిగ్గా అదే సమయంలో టాస్క్ ఫోర్స్ అక్కడికి వెళ్లి అసభ్యకరంగా ఉండి, చిందులు వేస్తున్న వారిని అరెస్ట్ చేసి ముజ్రా పార్టీని భగ్నం చేశారు. నలుగురు ట్రాన్స్ జెండర్లు, ఎనిమిది మంది యువకులను అరెస్ట్ చేసి పీఎస్ కు తరలించారు. ఎప్పటినుంచి ఇది జరుగుతోంది, గతంలోనూ నిర్వహించారా అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. పార్టీలో డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు తీసుకున్నారా అనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

## బజ్జీకి అప్పులు ఇవ్వలేదని... వేడి నూనె పోసిన

**మహబూబ్ నగర్ :** ఓ వ్యక్తి తనకు బజ్జీలు అరువు ఇవ్వలేదని ఆ దుకాణం యజమానిపైనే క్రూరంగా ప్రవర్తించాడు. అందరూ చూస్తుండగానే సల సల కాగిన నూనెను అతనిపై పోసేశాడు. ఈ ఘటనలో సదరు షాప్ ఓనర్‌తో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నెకు చెందిన బొజ్జన్న గౌడ్ స్థానికంగా మిర్చీ బజ్జీల దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్:
మండలం సర్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త కుటుంబాన్ని పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు, వారితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మల్గొంద, తాజా మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ సర్పంచ్ హనుమంతు,నాయకులు లక్ష్మారెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సాయిలు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రైతు హామీల సాధన దీక్ష లో పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి



పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):
రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సోమవారం బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి ప్రజా ప్రతినిధులు తలపెట్టిన రైతు హామీల సాధన దీక్ష లో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య నాయకుల తోపాటు రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల పట్ల జవాబు దారిగా ఉండాలి

-ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తాం
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
-ప్రజావాణిలో ప్రజల నుండి 87 దరఖాస్తు స్వీకరణ



మెదక్ (ప్రజాజ్యోతి )
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని అన్నారు. ప్రజావాణి, ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి.కాలయాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూల నుండి భూ సమస్యలు 25, పెన్షన్స్ -04, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 19, ఇతర సమస్యలు-39, దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
-రాష్ట్ర యువజన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి

రాయపోల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలు నిలబెట్టుకోకుండా తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్న విధానం నచ్చక తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్టు బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఇసాక్ .పరకాల కృష్ణ బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇసాక్ , పరకాల కృష్ణ కుగులాబీ కాండం కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పేద ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తుందని అన్నారు రాబోయే రోజుల్లో మళ్ళీ కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు అవలంబిస్తుందని. ఇప్పటివరకు రుణమాఫీ. ఆర్ గ్యారంటీలు అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల నోట్లో మట్టి కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరిగి పేద ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు



# ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేస్తాం

-నవాంద్గి సొసైటీ సర్వసభ సమావేశంలో
-సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి

బషీరాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు మహాజనసభ నవాంద్గి సొసైటీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం లో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్న వారు ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసి సిద్ధంగా ఉంచుకోవాలని ప్రతి రైతుకు రుణమాఫీ అందేటట్లు ఏవైనా ప్రాబ్లం ఉన్న వాటిని లిస్టు తయారు చేసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తే వారు ప్రభుత్వానికి ఆ లిస్టు అందజేయడం జరుగుతుంది ప్రతి రైతుకు మెయిల్ చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ సొసైటీ సంఘం నిబంధన ప్రకారంగా మన కుటుంబ సభ్యుల సంఘం ద్వారా రైతులు ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేయడం ఆనాతిగా ఉందని ఈరోజు ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .మన నావంద్గి సొసైటీ ద్వారా 900 రైతుల లిస్టు పంపిస్తే 600 మంది రైతులు రుణమాఫీ కాలేదు, లక్ష యాభై వేల రుణమాఫీ 160 మందికి మాత్రమే రుణమాఫీ అయింది, రెండు లక్షల రుణమాఫీ 47 మందికి మాత్రమే మిగతా 600 పైన ఉన్నసభ్యులకు కూడా రుణమాఫీ కావాలని మహాజనసభ సమావేశంలో సభ్యులమంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేటట్లు చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి, గోపాల్ హనుమంత రెడ్డి, నవీన్ రెడ్డి,పాపమ్మ,సీఈఓ వెంకటయ్య, బండెప్ప, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తాం

- జర్నలిస్టు ఇండ్ల దరఖాస్తు పత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి
- జర్నలిస్టు ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐజెయు) పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాలకు అతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఏత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు. త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్జి, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్ రెడ్డి, వర్దెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాం ప్రసాద్, జంగయ్య, చెప్పల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకట్ స్వామి గౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, మహేష్, మట్ట అశోక్ గౌడ్, రాజేంద్ర నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, ప్రేమ్ ,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

**అచ్చంపేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూపరిడెంట్, వైద్యుల సిబ్బందితో అత్యవసర సమీక్ష సమావేశంలో సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వార్డులను కలియతిరుగుతూ పేషంట్లతో వారికి అందుతున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిడెంట్ డాక్టర్ ప్రభు, డి సి హెచ్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ





చైర్మన్ అడ్వకేట్ రాజేందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రజిత మల్లేష్, వైద్యులు మహేష్, ప్రదీప్, నర్సింగ్ ఆఫీసర్లు, పారామెడికల్ ఆయుష్ ఆరోగ్యశ్రీ మిత్ర, వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండలం నూతన ఎంఈఓ గా అబ్దుల్ రహమాన్



**నవాబు పేట్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** చిటిగిద్ద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న అబ్దుల్ రెహమాన్ సోమవారం నవాబుపేట్ మండల గా ఎంఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆయనకు మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ జీవితంలో బాధ్యతగా పనిచేసినప్పుడే సంతృప్తినిస్తుంది

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా ఆడిట్ అధికారి వి. వీర భద్ర రావు కు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, స్వచ్ఛ ధనం, పచ్చ ధనం కార్యక్రమం గాని, మండల ప్రత్యేక అధికారిగా తన వంతు బాధ్యతలు పూర్తి స్థాయి లో నిర్వహించారని అభినందనలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసి 34 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించారని అన్నారు. అదేవిధంగా తన జీవితంలో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అదనపు కలెక్టర్ లు, పలువురు జిల్లా అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగితో తమకున్న ఉన్న అనుభూతిని పంచుకున్నారు. పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు కిలోమీటర్ల స్వచ్ఛ రన్ లో పాల్గొన్న యువత



**కేశంపేట సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి)**

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండల కార్యాలయం నుండి స్వచ్ఛ రన్ రెండు కిలోమీటర్ల పరుగు పంద్యాని నిర్వహించారు ఆసక్తిగల యువత మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి ఉచ్ఛావంతమైన యువకులు ఫిట్నెస్ క్లబ్ కేశంపేట నుండి యువకులు పాల్గొన్నరు ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ గా యాదయ్య పవన్ కుమార్ రెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు స్వచ్ఛ హి రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో మొదటి విజేతగా వై మదన్ కుమార్ రెండో విజేతగా ఎస్ మల్లేష్ మూడో విజేతగా ఎం నవీన్ విజేతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీ ఓ కృష్ణయ్య కాకునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ తోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నట్లు ఎంపీడీవో రవి చంద్రకుమార్ రెడ్డి తెలిపారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దుద్దెడ గ్రామ గౌడ సంఘం సభ్యులు అన్నారు. దుద్దెడ టోల్ ప్లాజా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ... సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కొల్లగొట్టిన యోధుడు పాపన్న అని, శత్రువులకు చిక్కకుండా కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని విస్తరించడం కోసం అహర్నిశలు శ్రమించడం అసాధారణ అంశమని అన్నారు. భావితరాలకు పాపన్న సేవలు తెలిసేలా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆరెపల్లి మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు ఆరెపల్లి లింగం గౌడ్, ఆరెపల్లి భాస్కర్ గౌడ్ , ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గున్నాల వెంకటేష్ గౌడ్, దామోదార్ గౌడ్, దశరథం గౌడ్, పరందాములు గౌడ్ , ఎల్లా గౌడ్, హరికిషన్ గౌడ్, తూర్పు గున్నాల శ్రీనివాస్ గౌడ్, బాలేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ





**అచ్చంపేట సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి ):**

అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని క్రీడాకారుల ఎంపిక పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కవిద్యార్థి,విద్యార్థులు, క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. నల్లమల్ల నుంచి గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించాలని అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని, అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం ను రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియం గా మారుస్తూ అన్ని హంగులు సదుపాయాలతో స్టేడియాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రాథమిక పాఠశాలలకు, జిల్లా పాఠశాలలకు ఎక్కువ శాతం నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ మాధవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, నాయకులు గోపాల్ రెడ్డి, రామనాథం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్తున్నారా

**-దొంగతనాల నివారణకు సైబరాబాద్ పోలీస్ వారి ముఖ్య సూచనలు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ కమిషనరేట్ సూచనలు దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోండి లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. సెలవులలో బయటకు వెళుతున్నప్పుడు సెక్యూరిటి అలారం,మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచింది.మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళము అమర్చుకునడం మంచిది.తాళము వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీ యొక్క స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారము ఇవ్వండి.మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి.మీ వాహనాలను మీ ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకొండి.మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి,మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వేయడం మంచిది.నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటి గార్డులుగా నియమించుకోండి.మీ ఇంట్లో అమర్చిన సిసి కెమెరా లను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్ పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి.వాటిని కూడా గమనించి దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్ తో కవర్ చేయడం మంచిది.బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల,బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది.మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిది.మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరా లు అమర్చు కొని డి.వి.ఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో ఉంచండి.అల్మరా మరియు కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు మరియు దిండ్ల క్రింద,అల్మరా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో,కప్ బోర్డ్స్ లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశం లో ఉంచడం చిది.బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోండి.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి.మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9490617100 కు లేదా మా వాట్సాప్ నెంబర్ 9490617444 కు ఫోన్ చేయండి.

# జిల్లా 3వ ర్యాంక్ సాదించిన గ్రామీణ యువకుడు

**కల్హేర్ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం గ్రామానికీ. చెందినా మార్ది జుమ్మా లక్ష్మణ్ ప్రభుత్వం ప్రకటిత చేన డీఎస్సీ ఫలితాలు 78.70 మార్కులను సాధించి జిల్లా స్థాయిలో మూడో ర్యాంక్ సాధించడం జరిగింది. కల్హేర్ మండలం చెందినా గ్రామ ప్రజలు ఆచార్యులు స్నేహితులు అభినందించడం జరిగింది

# వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి





-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

-ప్రజావాణి దరఖాస్తులు 60

సంగారెడ్డి , సెప్టెంబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల తో పాటు పెండింగ్ ధరఖాస్టులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిచడం తో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చూపి,ఆన్లైన్లో అప్డేట్ చేయాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు ప్రతి నెలా సమర్పించే ముందస్తు టూర్ డైరీలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ టూర్ డైరీ ప్రకారం ప్రతిరోజు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ సమస్యల పరిష్కారానికి, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీరాజ్ శాఖ ఏఈలు, జిపి సెక్రెటరీలు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యం గా కె జిబివి పాఠశాలలు, గురుకులాలు , సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని, త్రాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల విషయానికి వస్తే, రెవెన్యూ శాఖ 30, దరఖాస్తులు, సర్వే ల్యాండ్ రికార్డు 5, పౌరసరఫరాల శాఖ 2, పంచాయతీరాజ్ %ఙ% పి టి విభాగం 7, పురపాలక శాఖ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, విద్యాశాఖ 1, వ్యవసాయ శాఖ నుంచి 3, వైద్య ఆరోగ్య శాఖ 1, ఎక్సైజ్ శాఖ 2 , ధరఖాస్తులు అందాయని తెలిపారు తెలిపారు. అన్ని దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యల పై పోరాడేది ఎర్రజెండానే

-ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం సమరశీల పోరాటాలు

-సిపిఎం కొండాపూర్ మండల మహాసభలో

-జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-




ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే అని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు అన్నారు . సిపిఎం కొండాపూర్ మండల ఏడవ మహాసభ మండల కేంద్రంలో జరిగింది. ఈ మహాసభల సందర్భంగా పార్టీ ఎర్రజెండా ను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా వాగ్దానాలు చేస్తూ గద్దెనెక్కినాక ప్రజలను మర్చిపోతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు ఉద్యోగులు ప్రజలకు వ్యతిరేకంగా విధానాల ని అవలంబిస్తూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ల కు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తుందని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెద్ద ఎత్తున పెంచి సామాన్య ప్రజల పై భారాలు వేస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకిక విలువలపై దాడి చేస్తుందని అన్నారు. వీటిని ప్రజలు ఐక్యంగా చెప్పి కొట్టాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

-రైతులు అన్ని సౌకర్యాలు కల్పించాలి

-ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్

-సిబ్బందికి దిశ నిర్దేశం



సంగారెడ్డి , సెప్టెంబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షులు మల్కాపురం శివకుమార్ అధ్యక్షతన సిబ్బందితో అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో నిర్వహించబోవు వానాకాలం 2024-2025 సీజన్ %ఙజమీా% సిబ్బంది ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి తేమ శాతం, ఒక్కో సంచికి సరియగు తూకం వేయుట, లారీల్లో రైస్ మిల్లులకు సరియైన బిల్లులతో(ట్రక్ షీట్స్ )సరఫరా చేయాలని సూచించారు . అలాగే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి, ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కేంద్రాలు నిర్వహించుటకు తగు సూచనలిచ్చారు. ఈ సమావేశమునకు డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్, సిబ్బంది హాజరైనారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ. శ్రీ చెన్నూరి రూపేష్,




సంగారెడ్డి , సెప్టెంబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కలిసిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సోమవారం రోజున హైదరాబాద్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట నియోజకవర్గంలోని దళితుల సంక్షేమ కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గం లో పర్యటించి, దళితుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రుణాలు మంజూరుకు పెద్ద మొత్తం లో నిధులు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి గాంధారి నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 30 సెప్టెంబర్

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో గల ఉర్దూ మీడియం పాఠశాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఎమ్ డి.జబ్బార్ టై బెల్టుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు శిఖరాలకు చేరుకుని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు ఖాజా బాబా,ఉర్దూ మీడియం పాఠశాల చైర్మన్ ఎండి.హబీబ్,మాజీ డిప్యూటీ సర్పంచ్ రఫీ, కాంగ్రెస్ నాయకులు ఎండి.నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంటలు కబ్జా చేసిన మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోండి






-ప్రజావాణిలో రాంపూర్ ప్రజల ఫిర్యాదు

కొల్చారం ( ప్రజాజ్యోతి )

అక్రమంగా రెండు కుంటలను కబ్జా చేసిన ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం నాడు ప్రజావాణిలో మండల తహసిల్దార్ గఫర్ మియాకు రాంపూర్ గ్రామ ప్రజలు మండల పార్టీ అధ్యక్షుడు మావయ్య గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. మల్లేశం గౌడ్ మరియు రాంపూర్ ప్రజలు మాట్లాడుతూ గ్రామ శివారులోని కప్పలగుంట, తేనెల కుంట ల భూమిని దాదాపు 10 ఎకరాలు కబ్జా చేసి ఎస్ ఎల్ ఎమ్ ఐ కంకర మిషన్ యాజమాన్యం యంత్రాలతో చదును చేసి అక్రమంగా సాగు చేసుకుంటున్న మాజీ సర్పంచ్ సామల యాదగిరిపై చర్య తీసుకొని షట్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ భూమిలో అధికారులు పాతిన ప్రభుత్వ భూమి బోర్డును సైతం తొలగించి దాదాపు 8 ఎకరాల అసైన్డ్ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నాడు. కుంటలు, అసైన్డ్ భూమిని కబ్జా చేసిన సామల యాదగిరి పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. స్పందించిన తహసిల్దార్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కు పిర్యాదు పై ఎండాస్ చేసి తక్షణమే సర్వే చేసి హద్దులు చూస్తూ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇరిగేషన్ ఏఈ ని ఆదేశించారు. మాజీ సర్పంచ్ వెంకటేశం,నెల్లి రాజు, మల్లేష్, శ్రీశైలం, మోహన్ , సోమ శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





-ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు,

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్, అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు పౌష్టికారం తీసుకోవాలి

-గర్భిణీలు పిల్లలు పౌష్టిహారం పై అవగాహన

మోమిన్ పెట్ సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి )

పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం దరిచేరదని. గర్భిణీలు. బాలింతలు. కిశోర బాలికలు నిర్దిష్ట ఆహార నియమాలను పాటించాలని మర్పల్లి ప్రాజెక్టు మోమిన్పేట్ సిడిపిఒ ప్రవీణ సూపర్వైజర్ పుష్పలత అన్నారు సోమవారం మోమిన్ పెట్ మండలంవెల్చాల్ అంగన్వాడి సెంటర్ గోవిందపూర్ గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గురించి ప్రజలను అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖలతోపాటు గ్రామములో ఉన్న వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములను చేసుకున్నామన్నారు స్థానికంగా లభించే ఏ ఆహారంలో ఎలాంటి పోషక విలువలను ఉన్నాయో తెలియజేస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు వాటిని కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు గోవిందపూర్ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలు అవగాహన సదస్సులో పాల్గొన్నారు



# ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లాకు లేదు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మురవి**

చేర్యాల ప్రజాజ్యోతి :

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గోదావరి ఎస్ఆర్ఎస్ పి అధికారులను ఆదేశించిన వెంటనే తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి డ్యాం ను నింపారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మురవి మాట్లాడుతూ.. తపాస్ పల్లి జలాలను ఆలేరు నియోజకవర్గానికి మళ్లించడం లేదని కాదల్చుకొని టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై కొమ్మురవి ఫైర్ అయ్యారు. గత పాలకుల నిర్లక్ష్యం వలెనే తపాస్ పల్లి రిజర్వాయర్ నీటి జలాలు సిద్దిపేటకు తరలించడంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించారని అలాంటి నాయకులు తపాస్ పల్లి డ్యాం గురించి కానీ నీటి జలాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని హెచ్చరించారు. దయ్యాలకు వేదాలు వల్లించినట్లుగా ఉందని కొమ్మురవి ఆశ్చర్యపోయారు. రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అందుకు 18,000వేల కోట్ల రుణమాఫీ దిశగా చేయడం జరిగిందని



గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇలాంటి అనవసరపు మాటలు మాట్లాడితే రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రాంత రైతంగానికి ప్రజలకు మీరు చేసిన అరాచకాలు, అవినీతి జలదోపిడి అన్ని ఆధారాలు ఉన్నాయని సరైన సమయంలో గుణపాఠం చెపుతామని పేర్కొన్నారు. ఇకనైనా దొంగ ప్రకటనలు మానుకొని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములై నిజాయితీని చాటుకోవాలని తెలిపారు. లేదంటే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పిఎసిఎస్ చైర్మన్ మేరుగు కృష్ణ, కౌన్సిలర్ తార -యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి,రాంపూర్ మాజీ సర్పంచి శంకర్ గౌడ్,వేచరేణి మాజీ సర్పంచి జ్యోతి వెంకటేష్,భూమని బాలరాజు, బండ కనకయ్య, తాళ్లపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

సిపిఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలపై ఐక్యంగా,పట్టుదలతో పోరాడితే ఎంతటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభను జయప్రదం కావాలని కడవేర్గు బస్టాండ్ వద్ద గల సిపిఎం జెండాను కొంగరి వెంకట మావో ఆవిష్కరించారు అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న బూర్జువా, భూస్వామ్య లక్షణాలు గల ప్రభుత్వాలు బడా భూస్వాముల కార్పొరేట్ వర్గాల కొమ్ముగాస్తు పేదలను, రైతులను, కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మోయలేని భారాలు మోపుతున్నారని ఈ విధానం సరైనది కాదని గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంఘటితంతో సిపిఎం సభ్యులు కార్యకర్తలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను గుర్తించి సంఘటితంగా పోరాడితే సమస్యలన్నీ పరిష్కరించబడతాయని కడవేర్గు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ రాబోయే రోజుల్లో అధ్యయనం చేస్తుందని ప్రస్తుతం గ్రామంలోని ప్రజలు రేషన్ కార్డుల కోసం పెన్షన్ల కోసం ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని ఈ సమస్యలతో పాటు గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సమస్య, వీధిలైట్ల సమస్య భూ సమస్య లు పరిష్కారం కాకుండా ఉన్నాయని వీటిపై ఇంకా లోతుగా గ్రామంలో అధ్యయనం నిర్వహించి పోరాటాలకు రూపకల్పన చేస్తామని సిపిఎం నిర్వహించే పోరాటాలకు ప్రజలు పూర్తి స్థాయిలో




మద్దతునిస్తూ భాగస్వాములు కావాలని అప్పుడే గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఈ గ్రామ శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా మర్యాల సత్తయ్య తిరిగి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కమిటీ సభ్యులు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సభ్యులు పిట్టల శ్రీనివాస్, బాగోతం బాబు, జల్లి రాములు, మడికొండ కిష్టయ్య, కోడూరు బుచ్చయ్య, భద్రయ్య, పిట్టల యాదయ్య, ప్రశాంత్, పిట్టలచిన్న మల్లయ్య, బాగోతం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై అత్యాచారానికి ఒడిగట్టిన దుండగున్నీ కఠినంగా శిక్షించాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

కొమురవెల్లి మండలంలోని ఓ గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో ఒక డాక్టర్ పై అత్యంత పాషవికంగా అత్యాచారం ఘటనకు ఒడిగట్టిన సంఘటనను మరువకముందే తెలంగాణలో కొమురవెల్లి మండలంలో ఓ గ్రామంలో అభం శుభం తెలియని పసిపాపపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన వెలుగులోకి రావడం ప్రభుత్వము మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఇలాంటి ఘటనలు అనేకమార్లు అనేకచోట్ల జరుగుతున్న




కఠినమైన చట్టాలు చేసిన దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. బాలికకు న్యాయం జరిగేంత వరకు విద్యార్థి సంఘాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ సమావేశంలో స్పందన శృతి తదితరులు పాల్గొన్నారు

# బదలి పై వెళ్లిన వైద్య సిబ్బందికి సన్మానం



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 30 సెప్టెంబర్

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం లోని స్థాయి పెంచబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదరీలలో భాగంగా పలు ప్రాంతాలకు వెళ్లిన వైద్యాధికారులు,నర్సింగ్ అధికారులు,క్లర్కులు,ఆరోగ్య సిబ్బందికి సోమవారం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్.మాధురి,డాక్టర్.ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పనా,డాక్టర్ సాయిరాం,గోవర్ధన్,కళ్యాణ్,విజయ,చెన్నకేశవ, రమేష్,రాజేశ్వర్,సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్గాపూర్ మండల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



సిర్గాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు వివిధ భూ సమస్యలపై దరఖాస్తులను తహశీల్దార్ ఉమా శంకర్ కు అందించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోచాపూర్ లో పౌర హక్కుల తహశీల్దార్ ఉమాశంకర్



సిర్గాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచపూర్ గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహశీల్దార్ ఉమాశంకర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మదన్, హెడ్ కానిస్టేబుల్ తుకారం స్థానిక గ్రామస్తులతో సమావేశమై పౌర హక్కుల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉమాశంకర్ సూచించారు. గ్రామాల్లో అంటరానితనం అమానుషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల నీటిని తొలగించాం

**-త్వరలో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం**
**-డి ఈ నాగరాజు**





కొల్చారం (ప్రజాజ్యోతి )

గుంతలో నిలిచిన నీటిని జేసీబీ సహాయంతో మురికి కాలువలోకి వెళ్ళేటట్టు కాలువ తీసి నీటిని తొలగించారు. సోమవారం నాడు సర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాలతో ఆర్ అండ్ బి డిఈ నాగరాజ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, మాజీ సర్పంచ్ (గజీనీ) వెంకట గౌడ్, సీనియర్ నాయకులు పట్లోరి అనిల్ కుమార్ సహకారంతో పోతంశెట్టిపల్లి చౌరస్తా కమాన్ వద్ద సంగారెడ్డి వెళ్లే అప్రోచ్ రోడ్ పైన నిల్చున్న నీళ్లను జెసిబి తొలగించెందుకు కృషి చేశారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని డి ఈ నాగరాజు అన్నారు.

# ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది

నారాయణఖేడ్:



మండల పరిధిలోని జగన్నాథ్పూర్ గ్రామానికి చెందిన బిరదర్ కాశీనాథ్ డీఎస్సీ 2024 ఫలితాలలో తెలుగు భాష పండితునుగా జిల్లా మొదటి ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఇంట్లో కూర్చొని కఠోరమైన శ్రమ చేశానని, చిన్నతనంలోనే మా నాన్న మరణించడం కుటుంబం భారం తన పైన ఉన్నప్పటికీ, ఎంతో కష్టపడి చదివానని నా కష్టానికి ఫలితం దక్కిందని ఆ భగవంతుని కృపతో నాకు ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జగనత్పూర్ గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ కట్టడాలపై రేవంత్ సర్కార్ ఫోకస్

**-అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలయ్య**



హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా పనితీరుపై అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరో విధంగా మాట్లాడడం బీఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉండగా హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పలు సందర్భంలో మాట్లాడారని గుర్తు చేశారు. తీరా అధికారం కోల్పోయాక కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే ఓర్వలేక సీఎం రేవంత్ సర్కార్ పై బురదజల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడిన కెసిఆర్ సర్కారును ప్రజలు గద్దెదించిన బుద్ధి రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా సీఎం రేవంత్ సర్కార్ చర్యలు తీసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో హైదరాబాద్ ప్రజలు వరదలతో ప్రాణాలు కోల్పోతుంటే చూస్తూ కూర్చున్న మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని వ్యంగ్యంగా అన్నారు. హైదరాబాద్ ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు హైడ్రా పనిచేస్తుందని పేర్కొన్నారు. చెరువులు కుంటలను కబ్జా చేసి అక్రమ కట్టడాలను నిర్మించి ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంస్కరణలను ప్రవేశ పెడుతున్న తరుణంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం మానుకోవాలని చురక అంటించారు. మాజీ సీఎం కేసీఆర్ వరదల సమయంలో హైదరాబాద్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అక్రమ కట్టడాలపై ముందస్తుగా సమాచారం ఇచ్చిన తర్వాతనే హైడ్రా తన పని తాను చేసుకుపోతుందన్నారు. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ తరానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**-జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీని అగ్రస్థానంలో నిలిపాం**
**-శివసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తా**
**-తాండూర్ కు మరో మూడు డిసిసిబి బ్యాంక్ లు ఏర్పాటు చేస్తాం**
**-తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

తాండూర్ సెప్టెంబర్30 ప్రజా జ్యోతి :-

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజు పట్టణంలోని సల్లా గార్డెన్ ఫంక్షన్ హాలో ఏర్పాటుచేసిన ఎల్మకన్న సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి రైతు కూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. తను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మూడు సంవత్సరాల తక్కువ సమయంలోనే సొసైటీ బ్యాంకును ఉన్నత స్థాయికి తీర్చిదిద్దామన్నారు. పేపర్లకు స్వస్తి చెప్పి సొసైటీలో అన్ని సేవలు కంప్యూటరైజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ఆయా పరిధిలోని రైతులకు నమ్మకం కల్పించడం జరిగిందన్నారు. డీసీసీబీ బ్యాంకు రూ 600 కోట్ల టర్నోవర్ స్థాయిలో నుంచి రూ 2వేల కోట్ల టర్నోవర్ స్థాయికి పెంచడం జరిగిందన్నారు. చైర్మన్ గా ఉన్నప్పుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు రూ పది పైసల వడ్డీపై గోడౌన్ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు . దేశంలోనే ఏ ప్రభుత్వం చేయలేని సాహసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అతి తక్కువ సమయంలోనే మూడు విడుతల్లో అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల లోపు రుణాలు రూ 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. కొంత మంది రైతులకు సాంకేతిక కారణాలతో, కొన్ని డాక్యుమెంట్స్ వివరాలు సరిగా లేకపోవడంతో బ్యాంకు ఖాతాకు పోల్చితే లోపాలు వస్తుండటంతో కొంత మందికి రుణమాఫీ కాలేదని అట్టి వారికి కూడ త్వరలోనే రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. గతంలో చాలా మంది ఎమ్మెల్యేగా పని చేశారు, తాండూర్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా నాకు అవకాశం వచ్చించారు , మీ అందరి ఆశీస్సులు, సూచనలతో ఈ దఫా కనివిని ఎరుగని రీతిలో తాండూర్ ను అభివృద్ధి చేసుకుందామన్నారు. మాటకు కట్టుబడే వ్యక్తిగా తాను ఉత్తిత్తి హామీలకు స్వస్తి చెప్పి చేసే పనిని సకాలంలో పూర్తి చేస్తానన్నారు. ఎన్నో దశబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని శివసాగర్ ప్రాజెక్టును సైతం పూర్తి చేసే బాధ్యత తనపై ఉందనారు. అంతే కాకుండా కోటపల్లి, జుంటుపల్లి ప్రాజెక్టుల అభివృద్ధి కోసం తాను నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, ఎల్మకన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ నర్సింహ్మ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు నాగప్ప, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మాజీ వైస్ ఎంపిపి స్వరూప రెడ్డి , నాయకులు ధారసింగ్, ఉత్తమ్ చంద్, వడ్డే శ్రీనివాస్, రాజ్ కుమార్, డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేట యూనియన్ బ్యాంకులో డబ్బులు లేవు

**-వినియోగదారులతో సిబ్బంది దురుసు ప్రవర్తన...**

**-అయోమయంలో వినియోగదారులు...**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



పెద్ద శంకరంపేట యూనియన్ బ్యాంకు లో వినియోగదారులకు ఎదురవుతున్న సమాధానం డబ్బులు లేవు. ఈ సమాధానంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. నిత్యం వివిధ రకాల లేవాదేవిల కోసం బ్యాంకు కి వెళ్లాల్సి వస్తుందని బ్యాంకు సిబ్బంది ప్రవర్తన తో విసిగి పోతున్నాం అని వినియోగదారులు వాపోతున్నారు.చిన్న మొత్తాలను మినహాయించి 50 వేల పైచిలుకు డబ్బుల కోసం వెళితే బ్యాంకులో డబ్బులు లేవనే సమాధానం వినిపించడం పరిపాటిగా మారిపోయింది. డబ్బులు డ్రా చేయడానికి వెళితే ఆన్లైన్ పేమెంట్ చేసుకోండి అనే సమాధానమే ఎక్కువగా వినిపిస్తుందని వినియోగదారులు వాపోతున్నారు తమ తమ ఖాతాల్లో ఉన్న డబ్బులు డ్రా చేయడానికి వెళ్లి క్యాష్ కౌంటర్లో క్యాషియర్ కి చెక్ రూపంలో గానీ ఓచర్ రూపంలో గానీ ఇస్తే సదరు క్యాషియర్ ఆ ఓచరిని డబ్బులు లేవు అంటూ మొహం మీద కొట్టినంత పని చేస్తున్నాడని చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా క్యాషియర్ ప్రవర్తన పట్ల వినియోగదారులు తీవ్ర అసంతృప్తి ఉన్నామన్నారు కనీసం దీని కారణంగా బ్యాంకులో డబ్బులు లేవు కొంచెం వెయిట్ చేయండి ఈ టైం వరకు ఇస్తాం లాంటి సమాధానం కూడా క్యాషియర్ చెప్పకుండా ఓచర్ ని మొహం మీద కొట్టినట్టుగా ప్రవర్తిస్తున్నాడని వినియోగదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ విషయమై మేనేజర్ దగ్గరికి వెళ్లి అడగగా ఆయన రేపు తీసుకోండి లేదా వేరే ఎవరైనా అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయమంటే చేస్తామంటూ సమాధానం చెప్తున్నాడన్నారు లేదు సార్ మాకు డబ్బులు అత్యవసరం అంటే సరే సాయంత్రం వరకు చూద్దాం అన్నట్టుగా సమాధానం ఇస్తున్నాడని వారు తెలిపారు. మా డబ్బులు మాకు ఇవ్వడంలో జాప్యం చేయడం ఒక ఒక ఎత్తయితే వారి ప్రవర్తన మరీ ఒక బిచ్చగాడిని డబ్బులు లేవు పో అని కసురుకున్నట్టుగా ఉందని వారు వాపోతున్నారు. నిత్యజీవితంలో నగదు తోనే తీర్చుకునే అవసరాలు ఎన్నో ఉంటాయి అని అన్నిటికీ అకౌంట్ ట్రాన్స్ఫర్లతో పనులు జరగవు కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఎంతో మంది ప్రజలు తమ తమ అవసరల నిమిత్తం బ్యాంకు కి వస్తుంటారని బ్యాంకు సిబ్బంది తమ తీరు మార్చుకొని వినియోగదరులకి మంచి సేవలు అందించాలని వారు కో రుతున్నారు ఈ విషయమై పత్రికా విలేకరి మేనేజర్ ని వివరణ కోరగా సరైన సమాధానం లభించలేదాన్నారు...

# బహుజన బతుకమ్మ కార్యక్రమం విజయవంతం చేయాలి

**-బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీని కన్వీనర్ మేకల వీరన్న యాదవ్**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**



పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సెప్టెంబర్ 27న వివిధ పార్టీలు, జేఏసి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 30 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ కన్వీనర్ గా మేకల వీరన్న యాదవ్, చీఫ్ కోఆర్డినేటర్ గా మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత, కోఆర్డినేటర్లుగా కౌన్సిలర్ లను, సలహాదారులుగా కవ్వ లక్ష్మా రెడ్డి, కేడం లింగమూర్తి, బోలిశెట్టి శివయ్య, ఆకుల వెంకన్న, చిత్తరి రవీందర్, అక్కు శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వాల్ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ఆవిష్కరణ చేసారు. అక్టోబర్ 7 సోమవారం హుస్నాబాద్ పట్టణం లో సాయంత్రం 4 గంటలకు బహుజన బతుకమ్మ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమం లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకురాలు విమలక్క, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పాల్గొంటారన్నారు. మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ లతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు





**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ 59వ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్, మండల అధ్యక్షులు గంగం మదన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ లకావత్ మానస, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు భాగ్యరెడ్డి, బోజు రమా, కొంకటి నళిని, వాల సుప్రజ, మండల మాజీ అధ్యక్షులు వంగా వెంకట్రామిరెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గందే చిరంజీవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, సీనియర్ నాయకులు ఆకుల వెంకన్న, కొంకటి రవి, గోనెల మధుకర్, కుతాటి విజయ భాస్కర్, బొజు రవి, ప్రభాకర్ రెడ్డి, గడ్డం సదానందం, మహిళా నాయకులు స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి పిల్డ్ అసిస్టెంట్ బండ్ల స్వామి పై దాడి చేసిన నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**-జిల్లా డివియంసి సభ్యులు ,డిబిఎఫ్ జాతీయ నాయకులు పెద్ద లింగన్న గారి శంకర్**



**రాయపోల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండలం వడ్డేపల్లి పిల్డ్ అసిస్టెంట్ బండ్ల స్వామి పై దాడి చెసిన నిందితుల పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు ,డిబిఎఫ్ నేత పెద్ద లింగన్న గారి శంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మరమ్మత్తు లో వున్న బర్ల గడ్డికోత మిషన్ ను స్వామి 17 వేలకు కొనుగోలు చెసి మూడు వేలు పెట్టి మరమ్మత్తు చెయించుకున్నందున ఇంకా రెండు వేలు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు.ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లింపు లో రెండు రోజులు ఆలస్యం కావడంతో స్వామి ఇంట్లో లేని సమయంలో ఇంట్లో కి వెళ్లి స్వామి కూతురు ను పక్కకు తోసి మిషన్ వెసుకొని పోతుండగా దారిలో స్వామికి కనిపించడంతో అడ్డుకొని మిషన్ ఎందుకు తీసుకపోతున్నావని నిలదీసిన పాపానికి మిషన్ బెల్టుతో ముగ్గురు స్వామి పై విచక్షణ రహితంగా చితకబాదరన్నారు.బాధితుడు స్వామి రాయపోల్ పోలీసులకు ఆదివారం పిర్యాదు చెసిన ఇప్పటి వరకు కేసు నమోదు చెయకుండా విచారణ పేరుతో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.వెంటనే నిందితుల పై అట్రాసిటి కేసు ,క్రిమినల్ కేసులు నమోదు చెయాలన్నారు.నిందితులకు కొంతమంది నాయకులు వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు.

# నవభారత్ పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్ లో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అయిలేని అనిత, స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**



హుస్నాబాద్ అభివృద్ధి ప్రదాత (లెజెండ్ )మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ జన్మదిన సందర్భంగా స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆయురారోగ్యలతో ప్రజలకు మరింత సేవ చేయాలని అర్చకులు దీవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మిర నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతకింది వెంకటస్వామి, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, మండల రైతు సంఘం నాయకులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రతాప్ రెడ్డి పరామర్శ



**జగదేవపూర్, సెప్టెంబర్30(ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండలం లోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రాజు గౌడ్ వాళ్ల నాన్న బిక్షపతి గౌడ్ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అలాగే వట్టిపల్లి గ్రామానికి చెందిన తలారి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలియడంతో వెంటనే రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కో అప్షన్ ఏక్బుల్, బి అర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ కవిత, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రం, కనకయ్య, బుద్ధ నాగరాజు, యశ్వంత్ రెడ్డి,బాల కిషన్,మోహన్ రెడ్డి,విజయ్ కుమార్, రాములు,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# పనుల అంచనాల మేరకే బిల్లులు చేయాలి






**-రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ చీఫ్ కంట్రోలర్ - రామకృష్ణ**

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో బడ్జెట్ అంచనాలకు మించి పనుల బిల్లులను చేయరాదని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ చీఫ్ కంట్రోలర్ రామకృష్ణ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో రాష్ట్రస్థాయి ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ బృందం పర్యటించి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన ఉపాధి హామీ ఏపీడీలు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఈసిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లా లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల అంచనాలకు అనుగుణంగా పనుల బిల్లులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ అధికారులను ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ఏ పనులు చేపడుతున్నారో ఆ పనుల వివరాలను ఆ పనులకు మొదటగా వేసిన అంచనా ప్రకారం పనుల నాణ్యతను పరిశీలించిన తర్వాతనే బిల్లులను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా అందుకు విరుద్ధంగా పనుల అంచనాలను కాకుండా బిల్లులు రూపొందిస్తున్నారని, అందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లుల ఆమోదుకు చర్యలు తీసుకునేందుకు ఈరోజు జిల్లాలో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు కిరణ్ బేడీ, కృష్ణారావు, ఆనంద్ రెడ్డి పి డి ఆర్ డి ఏ చిన్న ఓబులేషన్, అదనకు పిడి రాజేశ్వరి, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ నైట్ వాచ్మెన్ కు ఘన వేడుకలు






**-అనంతయ్యను సన్మానించిన డిసిసిబి వైస్ చైర్మన్**

**తాండూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :-**

తాండూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద రాత్రి వేళలో కాపలాగా ( వాచ్మెన్ ) ఉండే ఉద్యోగి అనంతయ్య పదవి విరమణ పొందారు. దీంతో ఎంపీడీవో విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఇట్టి సభకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్తు కార్యాలయం వద్ద రాత్రి వేళలో కాపలాగా ఉద్యోగిగా విధులు నిర్వహించే అనంతయ్య నేడు పదవి విరమణ పొందారని చెప్పారు. ఎంతో ఓర్పుతో కార్యాలయ ఆవరణలో రాత్రి వాచ్ మెన్ గా విధులు నిర్వహించి ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిధంగా మండల పరిషత్ పరిధిలోని వివిధ గ్రామాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులతో పాటు ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి,ఎంపీ ఓ రతన్ సింగ్, అటెండర్ లను కూడా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రంలో ఇలాంటి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఆనందరావు, ఇస్మాయిల్, లాలప్ప, మోన్య నాయక్, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

# ఏర్పుమళ్ళలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**బోంరాస్ పేట సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి:**

బొంరాస్ పేట్ మండలం పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-2లో సోమవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలు పండ్లు ఆకుకూరలను అందంగా పేర్చి పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు చిన్నారులకు ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సూపర్వైజర్ మంజుల వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి అక్షయ్, ఉపాధ్యాయులు నీలకంఠం, తుంకిమెట్ల క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు సుజాత,గౌసియబేగం,అర్చన,పద్మ,పద్మమ్మ,బాలమణి,యశోద,స్వరూప, చంద్రకళ,జగదీశ్వరి,సుగుణ,చాందిబాయి, నీలా, కవిత,అనసూయ



తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావం చాలా గొప్పది

– రాజేష్ రెడ్డి

బోంరాస్ పేట్ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి:



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్పల్లి లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చౌదర్ పల్లి ప్రాథమిక పాఠశాల లో సోమవారం అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేష్ రెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం సంతోషమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మండల విద్యాధికారి హరిలాల్ మాట్లాడుతూ...అంకిత జిల్లా వ్యాప్తంగా పెద విద్యార్థులకు చేస్తున్న సేవలు వెల కట్టలేనివన్నారు. మంచి ఆలోచన విధానంతో విద్యార్థులు పాఠశాలలు వచ్చే సమయంలో కాళ్లకు ఇసుక రాళ్లు కుచ్చుకోకుండ చెప్పులు, పుస్తకాలు దాచుకోవడానికి బ్యాగులు, బండలపై కూర్చోకుండా మ్యాట్ లు అందించడం మంచి ఆలోచన విధానం అని పేర్కొన్నారు. ఇంత చక్కటి ఆలోచన విధానంతో సేవా చేస్తున్న సంస్థ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మాజీ మండల వైస్ ఎంపిపి నారాయణ రెడ్డి, గ్రామ కార్యదర్శి , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు నర్సింలు ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది





– ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .

యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి

రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించడంతోపాటు, సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి రైతు సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తను డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మూడు సంవత్సరాల తక్కువ సమయంలోనే సొసైటీ బ్యాంకుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పేపర్లకు స్వస్తి చెప్పి సొసైటీలో అన్ని సేవలు కంప్యుటరైజ్డ్ చేయడం జరిగిందని, సొసైటీ పై రైతులకు నమ్మకం కల్పించడం జరిగిందన్నారు. డీసీసీబీ బ్యాంకు టర్నోవర్ 600 కోట్ల నుంచి 2000 కోట్ల వరకు పెంచడం జరిగిందని, రైతులకు మరింతగా సేవలు అందించాలనే ఉద్దేశంతో త్వరలో లక్ష్మీనారాయణపూర్ దగ్గర మరో నూతన డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. చైర్మన్ గా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు గోడౌన్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం జరుగుతుందని, అతి తక్కువ సమయంలోనే మూడు విడుతల్లో అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల లోపు 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. సాంకేతిక కారణాలతో, కొన్ని డాక్యుమెంట్స్ లో వివరాలు బ్యాంకు ఖాతాకు పోల్చితే లోపాలు వస్తుండటంతో కొంత మందికి రుణమాఫీ కాలేదన్నారు, త్వరలోనే ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, పి ఐ సి సి చైర్మన్ సురేందర్ రెడ్డి వైస్ చైర్మన్ వడ్డె రాములు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు మాజీ పి ఐ సి ఎస్ చైర్మన్ సిద్దురాలు,శ్రీనివాస్ డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు అమూర్తప్ప డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబారైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరిస్తా

–తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

తాండూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :–




తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలపై సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు చేసిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం ఉంటుందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూకు సంబంధించిన ఐదు దరఖాస్తులు కాగా , వ్యవసాయానికి సంబంధించినవి 2, విద్యుత్తు సమస్యపై 2, వెటర్నరీ కి సంబంధించిన ఒక దరఖాస్తు వచ్చినట్లు సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా చెప్పారు.

# పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి

జగదేవపూర్, సెప్టెంబర్30(ప్రజాజ్యోతి)



పిఆర్టీయూ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులుగా వంటేరు శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పిఆర్టీయూ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్, రాష్ట్ర బాధ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యవర్గంలో పిఆర్టీయూ జగదేవపూర్ మండలానికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కవిత జైలుకు వెళితే ఇలానే ట్రోల్ చేశామా

చేర్యాల ప్రజాజ్యోతి :



ఇటీవల దుబ్బాకలో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ నేత, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మంత్రి కొండ సురేఖ మెడలో నూలు దండా వేశారు. రఘునందన్ రావు కొండ సురేఖ మెడలో నూలు దండా వేయడంపై బీఆర్ఎస్ నేతలు కొందరు సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ట్రోలింగ్ వ్యవహారంపై చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ..అమ్మగా అక్కగా పిలుచుకునే మంత్రి కొండా సురేఖ తీవ్ర భావోద్వేగానికి గురికావడం, పలుమార్లు కంటతడి పెట్టడం తనపై ట్రోలింగ్ ఫోటోలు, వీడియో లు పెట్టడం బీఆర్ఎస్ నేతలకు తగదన్నారు. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లె. అమెరికా సంస్కృతి తెచ్చి బతుకమ్మకు అంటించింది మీ చెల్లె. బతుకమ్మ సహజత్వాన్ని చెడగొట్టిందే మీ చెల్లె" అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై విజయలక్ష్మి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి బిడ్డను ఇంత అవమానపరుస్తారా కేటీఆర్ అంటూ కేటీఆర్ పై ఫైర్ అయ్యారు. నీకు ఓ చెల్లె ఉంది కదా ఆమె జైలుకు వెళ్ళినప్పుడు మేము ఇలానే ట్రోల్ చేసామ అని కేటీఆర్ పై మండిపడ్డారు. ఖబర్దార్ కేటీఆర్ ఇకపై సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులు పెట్టిన ట్రోలింగ్ చేసిన ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.అనుచిత కామెంట్లు పెట్టి మంత్రి కొండా సురేఖ ను ఆవేదనకు గురిచేసిన బీఆర్ఎస్ కు శాపం తప్పకుండ తగులుతుందన్నారు.

## పాస్టర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 30 సెప్టెంబర్

జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ఓం నగర్ కాలనీలో గల చర్చిలో సోమవారం నిర్వహించిన సమావేశం లోసీనియర్ సభ్యులు పి.నతానిమల్, జే.ప్రేమాకుమార్ ఆధ్వర్యంలో నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా A.జాన్ బుచ్చయ్య,ఉపాధ్యక్షుడిగా j.ప్రభాకర్,కార్యదర్శిగా A.కృపాశేఖర్,ఉప కార్యదర్శిగా E.జాన్ విక్టర్,కోశాధికారిగా A.బోయాజు లను ఎన్ను కున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## అన్ని విద్యాసంస్థలను సిద్దిపేట కు తెచ్చాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట ఇందిరా నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సోమవారం ఐ ఎఫ్ ఎల్ యూ లో శిక్షణ పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఇందిరా నగర్ స్కూల్ అంటే నాకు ఎంతో ఇష్టమన్నారు. ఉపాధ్యాయులు స్కూల్ ను ఇంత గొప్ప గా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయిలో.. జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చారన్నారు. ఇక్కడి విద్యార్థులు ఐ ఎఫ్ ఎల్ యూ లో ఫారన్ లాంగ్వేజ్ లు నేర్చుకొని అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారు. అన్నారు. 10 లక్షలు ఆడిటోరియం కు మంజూరు చేస్తున్నమన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఈ స్కూల్ ఎంపిక అయ్యింది. అని కేంద్రం నుండి అదనపు నిధులు వస్తాయి. అన్నారు యోగా మీ మానసిక, శారీరక అభివృద్ధి కి దోహదం చేస్తుంది. అన్నారు అద్భుతమైన ప్రతిభ చూపాలి.. 10 th లో 10/10 తెచ్చుకునే అందరు పిల్లలకు IPAD లు ఉచితంగా ఇస్తా. అన్నారు సాయంత్రం విద్యార్థులందరికీ అల్పాహారం ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని విద్యాసంస్థలను సిద్దిపేట కు తెచ్చాం. అని మెడికల్ కాలేజీకి అనుబంధం గా నాలుగు కళాశాలలు నడుస్తున్నయి అన్నారు ఇందిరా నగర్ పాఠశాల 9th class విద్యార్థులకు కుకూడా IFLU ద్వారా ఫారిన్ లాంగ్వేజ్ లు నేర్పే ఏర్పాటు చేస్తా అన్నారు గొప్ప గా భోదించడం వల్లే ఈ పాఠశాల లో అడ్మిషన్ కోసం 1000 మంది దరఖాస్తు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. త్వరలో ఇందిరా నగర్ పాఠశాల ఉపాధ్యాయులకు స్పెషల్ గిఫ్ట్ తో వస్తా అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో మాత శిశు మరణాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి





- గర్భిణీలకు, బాలింతలకు భరోసానిచ్చేలా వైద్య సిబ్బంది పని చేయాలి
- అజాగ్రత్త వల్ల వారికి ఇబ్బందులు కలిగించే పరిస్థితి తేవద్దు
- ప్రమాదకర లక్షణాలను ముందే గుర్తించి తగు చికిత్సలు అందించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్విన్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):

జిల్లాలో మాత శిశు మరణాలను తగ్గించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్విన్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వైద్య అధికారులు సిబ్బందితో మాతృ మరణాలపై సమీక్షించారు. గత ఏప్రిల్ మాసం నుండి జిల్లాలో జరిగిన 5 మాతృ మరణాల పై ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ పవిత్ర తో పాటు డిప్యూటీ డిఎంహెచ్వోలు, సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలతో మాతృ మరణాలు అందుకు గల కారణాలను కేసువారిగా సంబంధిత వైద్యాధికారులను సమీక్షించారు. సిబ్బంది సేవ లోపం వల్ల గాని, అజాగ్రత్త వల్ల గాని గర్భవతులకు లేదా బాలింతలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు చికిత్సలు అందించడం వలన సాధారణ ప్రసవం జరిగే విధంగా జాగ్రత్త పడవచ్చని తెలిపారు, అధిక ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రసవం కూడా ఉన్నతశ్రేణి ఆసుపత్రిలో జరిగే విధంగా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భవతి, బాలింత తో పాటు పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యానికి భరోసానిచ్చేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్, శ్రీనివాసులు డెమో పి హెచ్ సి వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్దల పోరాటం..వర్గీకరణ చేస్తాం

-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపేట,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):

మాదిగల దశాబ్దాల పోరాటం వర్గీకరణ చేస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.సోమవారం కొత్తపల్లిలోని ఓఫంక్షన్ హాల్ లో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు.కులగణన పై తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.అందరికీ న్యాయం చేసేది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ అని వెల్లడించారు.అనంతరం పాపన్నపేటలో ఓ వస్త్ర దుకాణం ప్రారంభించారు.పాపన్నపేటకు చెందిన సిందోల్ నర్సింలు గేదె ఇటీవల పిడుగుపాటుతో చనిపోగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ పరిహారం కింద రూ.50,000 వేల చెక్కును ఆయనకి అందించారు.పాపన్నపేటకు చెందిన మలిదొడ్డి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు కృష్ణ కు రేషన్ దుకాణం నిర్వాహణ ఆర్డర్ కాపీ అందజేశారు.ఇందులో భాగంగా తహసీల్దార్ సతీష్ కుమార్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పూర్ర ప్రభాకర్,ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకులు అల్లారం రత్నయ్య,జిల్లా నాయకులు బాలరాజు,మండల కార్యదర్శి అల్లారం సుమన్,పిల్లుట్ల రాములు,అంబేద్కర్ సంఘము నాయకులు అనిల్,దాసు,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి,గౌస్,త్యార్ల రమేష్ గుప్తా,నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## జిల్లాస్థాయిలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):

జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రజావాణి సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సుధీర్ ల తో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 131 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో రెవిన్యూ శాఖ జిల్లా విద్యాశాఖ,



మున్సిపాలిటీ, ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, లీడ్ బ్యాంకు, ఏడి లాండ్ అండ్ సర్వే, నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు పంట పరిశీలన






బషీరాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో సోమవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన స్థానం రాజేంద్రనగర్ ప్రధాన శాస్త్రవేత్త లు డాక్టర్ రాంగోపాల్ వర్మ, డాక్టర్ వై చంద్రమోహన్,డాక్టర్ టి కిరణ్ బాబు, ఏరువాక కేంద్రం తాండూర్ కోఆర్డినేటర్ టి లక్ష్మణ్ శాస్త్రవేత్త, సి యమునా, తాండూర్ ఏ డి ఏ సి హెచ్ రుద్ర మూర్తి, వివిధ మండల వ్యవసాయ అధికారులు సూర్య ప్రకాష్, బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలైన కాశీంపూర్, నవాంద్గి,క్యాద్గిర కొర్విచెడ్ పత్తి కంది వరి పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది, వరిలో ఖండంతో వచ్చే పురుగు ఆకు ముడుత పురుగును గమనించడం జరిగింది వీటిని నివారించుకోవడానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరంట్రా నిలిప్రోల్ జీరో త్రీ మిల్లి లీటర్ల లీటరు నీటిని కలిపి మొక్క మొదలు వద్ద చుట్టూ నేలంతా తడిచే విధంగా పోయడం వలన పురుగు ఉదురుతాన్ని నివారించుకోవచ్చని తెలియజేశారు అదేవిధంగా ఫాటోస్ లోపాన్ని సవరించుకోవడానికి చిరు పొట్ట దశలో పొటాష్ చెరువులను వేసుకోవాల్సిందిగా సూచించారు. పత్తి పంటలో పచ్చ దోమ మరియు వడలు తెగులు ఉదురుతని గమనించి వాటి నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. వడలు తెగులు నివారానికి మూడు గ్రాముల కాపర్ ఎక్స్ క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బన్డెసిమ్ మిశ్రమాన్ని మొక్క మొదలు వద్ద చుట్టూ నేలంతా తడిచే విధంగా పోయడం వలన వడ తెగులను నివారించుకోవచ్చు అని తెలియజేశారు. వర్షం తగ్గిన తర్వాత పొలంలో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు ఆ తర్వాత 20 కిలోల యూరియా 15 కిలోల ఫాటోస్ మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు సూచించారు ఎసిట మీ ఫ్రిడ్ జీరో టు గ్రామ లేదా వెబ్సైట్ 1.5 గ్రామ్ ఫ్లోనిక మైడ్ జీరో త్రీ గ్రామ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. చుట్టుపురుగు పైట ఫోర్ట్ ఎండ తెగులు గమనించండి గమనించడం జరిగిందని తెలియజేశారు. ఆకు చుట్టు పురుగు నివారానికి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా ప్రోపోనోపాస్ టూ మిల్లీలీటర్ పైట ప్రొరా ఎండ తెగులు నివారానికి మంకోజేబ్ మూడు గ్రాములు లేదా మోటలక్సికల్ 2 గ్రాములు లీటర్ నేటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు వివిధ యజమాన్య పద్ధతుల గురించి రైతులకు సూచనలు చేశారు అధిక తేమతో కూడిన వాతావరణం లో తెగుళ్ల ఉధృతంగా పెరగడానికి అవకాశం ఎక్కువగా ఉందని నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ గణేష్ మాధవరెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

కొల్చారం (ప్రజాజ్యోతి)



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం కొల్చారంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నిరుడి చిన్న రాములు (52) ఉదయం 6 గంటలకు నిత్యం లాగా తన ఇంటి పక్కన గల గేదెల కొట్టం లోకి పాలు పితకడానికి కొట్టం లోకి వెళ్లగా కొట్టంలో బల్బు రాక పోవడంతో బల్బు సరి చేస్తూ ఉండగా ప్రమాద వశాత్తు విద్యుత్ వైరు తగిలి రాములు మేడ కు మరియు ఎడమ చేయి బొటన వేలుకి చూపుడు వేలుకి షాక్ తగిలి అక్కడిక్కడే మరణించాడు. మృతుడి భార్య మైసమ్మ పిర్యాది మేరకు యస్ ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహన్ని మెదక్ ఏరియా ఆసుపత్రి కీ తరలించి పోస్ట్ మార్టం చేయించారు. మృతునికి ఇద్దరు భార్యలు ఉన్నారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి అశ్రునయనలతో అనంతరం అంత్యక్రియలు చేశారు.

# వరిపంట పరిశీలన



పాపన్నపేట,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):

మండల పరిధి లోని మల్లంపేట గ్రామంలో సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.విజయకుమార్,సరిత క్షేత్రస్థాయిలో రైతుల వరిపంట పొలాలను పరిశీలించారు.బీడపిడలు,దోమపోటు,పాముపోడ తెగులు ఉన్నట్లు గుర్తించారు.వీటి నివారణకు డైనోటేఫ్యురా,వేపనూనె,టెబుకోనజోల్,మ్యాంకోజేబ్,ట్రైసైక్లోజెల్ మందులు తగిన మోతాదులో వాడాలని రైతులకు సూచించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు నాగరాజు,అసిఫ్ తదితరులు ఉన్నారు.

# విద్యతోపాటు మానవతా విలువలు పెంపొందిస్తున్న యూరో కిడ్స్




- యూరో కిడ్స్ "దానోత్సవం"లో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.

-పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు, నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన యూరోపిడ్స్ యాజమాన్యం.

మేడిపల్లి (ప్రజా జ్యోతి):

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధిలోని యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో "దాన ఉత్సవ్" కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు సరుకులు మొదలైనవి దానం చేయడమే ముఖ్య ఉద్దేశంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని లాలన అనాధాశ్రమం విద్యార్థులకు నిత్యవసర సామాగ్రి, పుస్తకాలు,తదితర వస్తువులను అనాధ ఆశ్రమ విద్యార్థులకు అందించారు.విద్యార్థులకు చిన్ననాటి నుండి ఇతరులకు సహాయం చేయడాన్ని నేర్పిస్తూ, ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో యూరోకిడ్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, లాలన ఆర్గనైజేషన్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కు నగర మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించారు.కె.ఆర్.సి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ దాదాపు మూడు నెలలు కొనసాగుతుందని నిర్వాహకులు నారాయణ తెలిపారు.ఈ సందర్బంగా నారాయణ మాట్లాడుతూ దీనిలో పిల్లలకు ఆటలు ఆడడానికి ఎంజాయిమెంట్ కు సంబందించినవని తెలిపారు.దీంతో పాటు మహిళలు,పురుషులకు సంభందించిన వస్తువులు,వస్త్రాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుండి పీర్జాదిగూడ,బోడుప్పల్ నగర ప్రజలు ఆదరిస్తున్నారని ఈ సంవత్సరం కూడ ఆదరిస్తాని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్ రెడ్డి,కొడె పోచయ్య,పిట్టల మల్లేష్,మద్ది యుగెందర్ రెడ్డి,నాయకులు బొడిగె క్రిష్ణ,యాసారం మహేష్,సాయి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ యువకుడికి..ప్రభుత్వ ఉద్యోగం

పాపన్నపేట,సెప్టెంబర్30( ప్రజాజ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో మెదక్ జిల్లా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కటికం శివకుమార్ మూడో ర్యాంకు సాధించాడు.కాగా ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడు.తండ్రి కటికం సుధాకర్ పాల వ్యాపారం చేస్తుంటాడు.ప్రభుత్వ బడుల్లో చదివి ఉద్యోగం సంపాదించడం పట్ల గ్రామస్తులు,మండల విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## తిరుపతి లడ్డు కల్తీ పై హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):

తిరుపతి లడ్డులో జరిగిన కల్తీ కి వ్యతిరేకంగా సోమవారం పరిగి పట్టణంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రారంభమయిన ఈ ర్యాలి ప్రధాన రహదారి నుండి తహిసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. తిరుపతి లడ్డులో కల్తీ చేసిన వారికి వెంటనే శిక్షించాలని, హిందూ ధర్మం పై ఇటువంటి దాడులను అరికట్టాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారులకు వినత పత్రం అందజేశారు. హిందూ దేవాలయాల ఆదాయాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయడానికి హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు మాట్లాడుతూ అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, దేవాలయ స్థిర-చర ఆస్తులను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యుల తోపాటు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యలో నుండి డంపింగ్ యార్డును తరలించండి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వెంకటరమణ హిల్స్ కాలనీ వాసులు




మేడిపల్లి(ప్రజా జ్యోతి) :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వెంకటరమణ హిల్స్ కాలనీలోని ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని సోమవారం కార్పొరేషన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కోఆప్షన్ సభ్యులు చిలిముల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వాసనతో ఇండ్లల్లో ఉండలేక పోతున్నామని,దాని నుండి పిల్లలకు,పెద్దలకు వ్యాదులు కూడ సోకే అవకాశం ఉందని వాపోయారు.వర్షాకాలం వచ్చిందంటే దాదాపు రెండు కిలోమీటర్లు వాసన ప్రభలుతుందని అన్నారు.కావున డంపింగ్ యార్డు తక్షణమే ఇకగకడ నుండి జానావాసాలు లేని ప్రాంతానికి తరలించాలని కోరారు.వెంకటరమణ హిల్స్ కాలనీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,కాలనీ మహిళలు, వనజ,లావణ్య,లత,స్రవంతి,హర్షిని తదితరులు పాల్గొన్నారు.

# బైకులను దొంగిలించిన ఐదుగురు నిందితుల అరెస్టు






- ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన డిసిపి సునీతరెడ్డి
- అయా ప్రాంతాల్లో పార్కు చేసిన 23 బైకుల దొంగిలింత
- ప్రాపర్టీని రికవరీ చేసిన గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు
- డబ్బు సంపాదనే లక్ష్యంగా పార్కు చేసిన బైకుల టార్గెట్
- మాస్టర్ కీ పథకం ద్వారనే బైకుల అపహరణ
- 20 కేసుల్లో పోయిన బైకుల విలువ రూ. 9,00,000 లు
- కేసును చేదించిన పోలీసులను అభినందించిన డిసిపి

యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఇతర పిఎస్ ల పరిధిలో 23 బైకులను దొంగిలించిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారని మహేశ్వరం జోన్ డిసిపి సునీత అన్నారు. దొంగిలించబడిన బైకుల విషయంలో ఏసీపీ కేపీవి రాజు, సిఐలు శంకర్ కుమార్, నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం యాచారం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి సునీత పాల్గొని నిందితుల వివరాలు వెల్లడించారు. డిసిపి మాట్లాడుతూ గ్రామాల్లో పార్కు చేసిన 23 బైకులను మాస్టర్ కి పథకం ద్వారా దొంగిలించారని వారిని పోలీసులు అరెస్టు చేశారని అరెస్ట్ అయిన వారిలో 1). తలకొండపల్లి మండలం వెంకట్రావు పేటకు చెందిన దుబ్బ హర్షవర్ధన్ (19), 2). యాచారం మండలం నందివనపర్తికి చెందిన ఎడ్ల రాజు (29), 3). యాచారం మండలం మేడిపల్లికి చెందిన బేత జంగయ్య (32), 4). యాచారం మండలం నంది వనపర్తికి చెందిన మహమ్మద్ అమీర్ (22), 5). యాచారం మండలం మేడిపల్లికి చెందిన జాల నాగరాజు (24) ఉన్నారని పేర్కొన్నారు. కాగా నిందితులనుంచి రూ. 9 లక్షల విలువచేసే 23 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే వీరిలో ప్రధాన నిందితుడు దుబ్బ హర్షవర్ధన్ ఇటీవల జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో గతంలో దొంగతనం చేసిన అనుభవం ఉండడం చేత పరిసర ప్రాంతాలలో పార్కు చేసిన బైకులను టార్గెట్ చేసి వాటి అపహరణకు పాల్పడుతున్నారని అన్నారు. దొంగతనం చేసి తనకు పరిచయం ఉన్న పైన పేర్కొనబడిన నిందితులతో పేద ప్రజలకు తక్కువ డబ్బులకు బైకుల్ని విక్రయించి డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో నిందితులు బైకుల దొంగతనానికి పాల్పడ్డారని వివరించారు. నిందితుల నుంచి 23 బైకులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని స్పష్టం చేశారు. ఈ కేసును చేదించిన పోలీసులను డిసిపి అభినందించారు. అనంతరం ఎస్సై తేజంరెడ్డి, హెూంగార్డు నరేందర్, కానిస్టేబుల్లు హాతిరాం, శ్రీనివాస్, సుందర్ లకు రివార్డులు అందజేశారు. సమావేశంలో ఎస్సైలు మధు కుమార్, సత్యనారాయణ ఇతర పోలీసులు ఉన్నారు.

## బేక్కిరి సుప్రీత్ రెడ్డి దశ దినకర్మంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

-ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



(ప్రజా జ్యోతి సెప్టెంబర్30/తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో బేక్కిరి గోవర్ధన్ రెడ్డి కొడుకు బేక్కిరి సుప్రీత్ రెడ్డి దశదినకర్మ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడాం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి నాయకులు రేణు రెడ్డి మాజీ సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ మాజీ సర్పంచ్ యాదయ్య మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య పవన్ వాల్మీకి రఘుపతి రెడ్డి సాయి రెడ్డి రామ లక్ష్మణ్ వెంకటయ్య రమేష్ గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి అనుచరులు



(ప్రజా జ్యోతి సెప్టెంబర్30/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన కావలి లాలమ్మ అనే వ్యక్తి మొన్న మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం 3000 రూపాయలు గ్రామ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాములు, నాగేష్,మహేష్ ప్రసాద్ యాదగిరి ఇంద్రకంటి సాయిలు శ్రీను కుమార్ శీను రవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యులకు ఆసరై ఆదుకుంటున్న కూకట్ పల్లి వినాయక భక్త బృందం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాల నుండి అభాగ్యులైన ఒంటరి మహిళలకు, వితంతువులకు, వయోవృద్ధులకు మూడు నెలలకు 900 రూపాయలు సంవత్సరానికి 3600 ప్రతి ఏటా సుమారు 150 మందికి నగదు రూపంలో పెన్షన్ లు ఇస్తూ వారికి అండగా ఉంటున్నారు. అనంతరం వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని, అదేవిధంగా గణేశుని మహిమగల లడ్డును వేలం వేసి వచ్చినటువంటి డబ్బును ప్రజాసేవ కోసం ఉపయోగిస్తున్నామని అన్నారు. మన పెద్దలు చెప్పినట్టుగా మానవసేవే మాధవ సేవ అన్నట్టు ఈరోజు ఏదో ఉడతా భక్తితో సంవత్సరానికి 3600 రూపాయలు ప్రతి మహిళకు సుమారు 150 మంది వరకు ఇచ్చి వారికి అండగా ఉంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం గత 12 సంవత్సరాలగా కమిటీ సభ్యుల యొక్క మద్దతుతో విజయవంతంగా నడుస్తుందని, ప్రజలకు కొంతవరకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు. ఆ భగవంతుడు ఎల్లవేళలా మాయందు దయతలచి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, ఈ పెన్షన్ ద్వారా లబ్ది పొందినటువంటి మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అర్జునపల్లి సూర్యారావు, ఉపాధ్యక్షులు నాయినేని పద్మారావు, కోశాధికారి చౌదరి సూర్యారావు, కార్యదర్శి అనంత నాగరాజు, సభ్యులు నర్సింగ్ రావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే పిఎసిఎస్ ప్రధాన లక్ష్యం

– పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి

–మండల కేంద్రంలో పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):

రైతుల అభ్యున్నతే ధ్యేయంగా సహకారం సంఘం పనిచేస్తుందని పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు గతంలో తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని వారంతా చెల్లించడం ద్వారానే మరి కొంతమంది రైతులకు రుణాలు అందజేసే వెసులుబాటు ఉంటుందన్నారు. 2022 – 23 ఏడాదికి గాను మొత్తం 1907 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాలు రూ. 47,37,44,681 లతోపాటు 1681 మందికి స్వల్పకాలిక రుణాలు రూ. 10,72,54,448 లు అందజేశామని స్పష్టం చేశారు. 676 మంది రైతులకు రూ.4,10,99,682 లు ప్రభుత్వం ద్వారా రుణమాఫీ జరిగిందన్నారు. రుణాలు పొందిన వారిలో 50 శాతం మాత్రమే రుణాలు తిరిగి చెల్లించారని మిగతా మిగతా 50 శాతం రుణాలు చెల్లించడం వల్లే కొత్త వారికి రుణాలు చెల్లించే అవకాశం ఉందన్నారు. రూ. 84 లక్షల వ్యయంతో సహకార సంఘం నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని భవనం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలా త్వరలోనే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా



ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన గోదాం ద్వారా ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, పాశ్ఛ భాష, ఐలయ్య, స్వరూప, కలమ్మ, లక్ష్మయ్య, సీఈవో నాగరాజు, జిల్లా కో–ఆపరేటివ్ ఆడిటింగ్ అధికారి సరస్వతి, బ్రాంచ్ మేనేజర్ నాగలక్ష్మి, వ్యవసాయ అధికారి రవినాథ్, రైతులు పాల్గొన్నారు.

# శాపంగా మారిన డిజిటల్ క్రాప్ సర్వే

కోడంగల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :

డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ఏఈఓ పాలిట శాపంగా మారిందని రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు 2064 మంది చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని . సాధారణ క్రాప్ బుకింగ్ కి డిజిటల్ క్రాప్ బుకింగ్ అని చెప్పేసి యమ పశంగా మారిందని . ఇట్టి విషయంలో రాష్ట్రంలోని వ్యవసాయ విస్తరణ అధికారులందరూ విస్తరణ అధికారులు వారి యొక్క హక్కుల కోసం జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , మరియు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ లకు విన్నపం సమర్పించడం జరిగిందని . మేము సమర్పించిన విన్నపాలలో విన్నపాలలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే చాలా ఇబ్బందికరంగా ఉంది అని చెప్పి మా గోడును వెల్లబోసుకున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల రెండు సంఘాలు మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులందరూ వారి సపోర్ట్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ మొత్తం అధికారులు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సిటీ ప్లానర్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీధర్ గౌడ్ ని గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలసి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ తర్వాత వారి శేష జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షులు కే.రాజారెడ్డి, వైస్ చైర్మన్ సమ్మెట ప్రసాద్, జనరల్ సెక్రెటరీ పురాణం విశ్వనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హజ్రత్ ప్రసాద్, కె.వి రామకృష్ణ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సుమ, రమణ, చక్రపాణి, వి రామ్ కుమార్, కే శంకర్ ఎసిపి శ్రీధర్ గౌడ్ పదవీవిరమణ ఘనంగా సత్కరించారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

–ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీలో రోడ్డు నెంబర్ 4 లో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, వీరస్వామి జ్యోతిబా, సాయి, కోటేశ్వరరావు, రామయ్య చౌదరి, బాలు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్ట కాలంలో ఉన్న ప్రజలుకు అండగా ఉండాం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

హైడ్రాకు సంబంధించి ప్రజలలో ఒక భయం ఏర్పడిందని ప్రజలు కష్ట కాలంలో ఉన్నప్పుడే వారికి అండగా ఉండాలని నియోజకవర్గ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ప్రజా సమస్యలపై ప్రతినిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని అలాగే ఎక్కడైనా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉంటే తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని, హైడ్రా కి సంబంధించి ప్రజల్లో ఒక భయం ఏర్పడిందని దీనిని తుడిచిపెట్టే బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు కూడా ప్రారంభమవుతున్న సందర్భంగా వేడుకలకు ఎక్కడ ఆటంకం కలగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసమే పోరాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పెండింగ్ పనులు కూడా పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

# ప్రకృతిని దైవంగా ఆరాధించడమే బతుకమ్మ పండుగ యొక్క పరమార్ధం




**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

ప్రకృతిని దైవంగా భావించి ఆరాధించడమే తెలంగాణ లో జరుపుకునే బతుకమ్మ పండుగ పరమార్థమని, ప్రకృతిలో లభించే పలు రకాల పువ్వులతో అందంగా పేర్చి భక్తిశ్రద్ధలతో మహిళలు బతుకమ్మ పండుగను జరుపుకుంటారని, పువ్వులను పూజించడం ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రంలోనే కనిపిస్తుందని, అందుకే ఈ పండుగ అన్ని పండుగలలో ప్రత్యేకమని, గౌరీ దేవిని బతుకమ్మగా భావించే జరుపుకునే ఈ పండుగ ప్రజలందరికీ సుఖశాంతులు అష్టైశ్వర్యాలు సౌభాగ్యాలు కలుగజేయాలని, మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ చందన అన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను రూపొందించి బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మలను పూజించారు. ఈ సందర్భంగా కళాశాల మహిళ సిబ్బంది నృత్యాలు చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక కోఆర్డినేటర్ నరసింహులు సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీమతి శ్రీదేవి,డాక్టర్ జహీదాబేగం,డాక్టర్ శ్రీహరి రెడ్డి,దయానంద్,నరేందర్ రెడ్డి, ప్రవళిక,సుమతి కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు






**-పిల్లలకు అన్ని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియూ కళాశాల, గిర్మాపూర్, కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎస్ఓ గుర్తింపు సాధించిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్

BLUE CLOUD SOFTECH
serving technology better

**- ఐఎస్ఓ 9001-2015, ఐఎస్ఓ27001-2022 సర్టిఫికేషన్ పొందిన బ్లూ క్లౌడ్**

**- డైరెక్టర్ మనోజ్ శాండిల్య తెలకపల్లి**

**జూబ్లీహిల్స్, సెప్టెంబర్30(ప్రజాజ్యోతి) :**

హైదరాబాద్ కు చెందిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (బిసిఎస్) ఐఎస్ఓ9001-2015,ఐఎస్ఓ 27001-2022, సర్టిఫికేషన్‌లను సాధించిన సంస్థ ఐఎస్ఓ900 అవార్డును అందుకుందని బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సిఎఫ్ఓ,హోల్ టైమ్ డైరెక్టర్ మనోజ్ శాండిల్య తెలకపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌లను సాధించడం మా సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయని, ఇది నాణ్యత, భద్రత మరియు సర్వీస్ డెలివరీ అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని. ఈ ధృవీకరణలు మా బృందం కృషి అంకితభావం ప్రత్యక్ష ఫలితమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్‌లకు అసాధారణమైన విలువను అందించే మా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి, సురక్షితమైన, అధిక నాణ్యత ఐటి పరిష్కారాలను అందించడంలో దాని అంకితభావానికి నిదర్శనమే ఐఎస్ఓ900 అవార్డు అని పేర్కొన్నారు.ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్,ఐఎస్ఓ 27001:2022 ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాధించిన సర్టిఫికేషన్‌లు అని, ఐఎస్ఓ9001:2015 ధృవీకరణ బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ క్లయింట్ అంచనాలను నిలకడగా చేరుకోవడం ద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచే బలమైన నాణ్యత నిర్వహణ వ్యవస్థను నిర్వహిస్తుందని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజయ్ రెడ్డి

**కల్హేర్ 30 సెప్టెంబర్ ప్రజాజ్యోతి.**

సంగారెడ్డి జిల్లా లోని మండల కేంద్రం కల్హేర్ నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ నికి. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకి సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. అందర్ సద్వినియోఘం చే సుకోనగలరు వినియోగం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పందరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, వినయ్ తాజా మాజీ సర్పంచ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# యువతీ యువకులు రక్తదానం చేయాలి

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, యువసత యూత్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**నందిగామ, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):** సమాజంలో యువతీ యువకులు ఆపత్కాల సమయంలో రక్తదానం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విజ్ఞాన్ డిగ్రీ కళాశాల మరియు యువసత్తా యూత్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కళాశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, ప్రిన్సిపల్ భవాని శంకర్, యువ సత్తా లక్ష్మణ్ తదితరులు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతీ యువకులు చిన్నవయసులో బలంగా ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి ఎక్కువసార్లు రక్తదానం చేసే అవకాశం ఉంటుందని వారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆసక్తి కనబరచాలని సూచించారు. యువతీ యువకుల రక్తాన్ని ఆయన పవిత్రంగా పోల్చారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నందుకు విజ్ఞాన్ డిగ్రీ కళాశాల




యాజమాన్యాన్ని విద్యార్థినీ విద్యార్థులను యువసత యూత్ నిర్వాహకులు లక్ష్మణ్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3న నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ పోటీలు ప్రారంభం

**-రాష్ట్రం నుండి 8 మంది క్రీడాకారుల ఎంపిక**



**ముషీరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు అక్టోబర్ 3 నుండి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు డా.రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా నుండి ఎనిమిది ఆటగాళ్లు బిఎం.పవన్ కుమార్, ఎం.నాగ అక్షయ, మేజర్ పద్మజ, ఎం.లక్ష్మి, చైతన్య, జి.కృష్ణ మూర్తి, ఆర్.ప్రత్యుష, కర్లింగ్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి అయిన వి.వసంత మాధురి ఎంపిక అయినట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా పోటీ ఇచ్చి తెలంగాణకు పథకాలు సాధిస్తామని వారు పేర్కొన్నారు

## లాంగ్ జంప్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

**- మేడిపల్లి జెడ్పి హై స్కూల్ పిడి భాస్కర్**

**- ఈనెల 10న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న చరణ్**




**యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా లాంగ్ జంప్ లో అత్యుత్తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పిడి భాస్కర్ అభినందించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో లాంగ్ జంప్ లో మేడిపల్లి జెడ్పి హైస్కూల్ కు చెందిన వి. చరణ్ తృతీయ బహుమతిని గెలుచుకున్నట్లు పిడి సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మేడిపల్లి జడ్పీ హైస్కూల్లో మాట్లాడుతూ.. చరణ్ లాంగ్ జంప్ లో జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని ఈ క్రమంలో ఈనెల 10న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మరింత అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి చరణ్ తనదైన సత్తాను చాటాలని ఈ దిశగా తనకు విజయం చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

# అక్టోబర్ 5న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ళ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** అక్టోబర్ 5 వ తేదీన నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఉన్న ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం మల్కాపూర్ రెవిన్యూ పద్మావతి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గంలోని ఎంఈఓ లతో ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అక్టోబర్



5 శనివారం పద్మావతి కన్వెన్షన్ హాల్లో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఉన్న ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈఓ లు ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ గా నియమితులైన దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**-శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైయం అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్**



**మొయినాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలం పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ గా నియమించడం పట్ల అతను ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి పార్టీ నా పైన నమ్మకంతో ఇచ్చిన పదవికి ఎల్లప్పుడు న్యాయం చేసే విధంగా బిజెపి పార్టీకి పనిచేస్తానని. నిరంతరం పార్టీ బలోపేతనానికి కృషి చేస్తూ. ఉన్నతమైన అభివృద్ధికి కష్టపడతారని దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు బీజేవైయం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టీ. యదిష్. జిల్లా సెల్ కన్వీనర్ కందికొండ ప్రశాంత్ గౌడ్. బీజేవైయం మొయినాబాద్ మండల్ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్. బీజేవైయం రాష్ట్ర కార్యదర్శి బట్టు రాజమల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గుండె వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ




**ముషీరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ గుండె నివారణ దినోత్సవం సందర్భంగా నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రగతి విద్యా నికేతన్ హై స్కూల్లో ప్రపంచ గుండె నివారణ దినోత్సవం పురస్కరించుకొని గుండె సంబంధిత వ్యాధులపై లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ ఆకుల రవీందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో షాదన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్, ప్రొ.ఫారెన్సిక్ మెడిసిన్ ప్రొ.డా.బోయిని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేపల్లి శ్రీనివాస్, నవ భారతి నిర్మాణం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల హేమంత్ పాల్గొని గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా మీడియా కన్వీనర్ డా. ఎం.హైజాక్ రాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ ప్రెసిడెంట్ లైన్ వాయిల శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ ఎస్.మధుసూధన్, ప్రిన్సిపాల్ సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

## నవబుపేట్ మండల పరిధిలో తొమ్మిది సబ్ సెంటర్లలో హెల్త్ క్యాంప్

**-వివరాలు తెలిపిన నవాబుపేట్ మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్**



**నవాబు పేట్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నవాబుపేట్ మండల పరిధిలోని 9 సబ్ సెంటర్లలో సోమవారం హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని నవబుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలలోని ప్రజల ఆరోగ్య క్షేమం కొరకు ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందు జాగ్రత్త కోసం ప్రజల క్షేమం కోసం గ్రామాలలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన ఏ హెల్త్ క్యాంపు సజావుగా కొనసాగిందని అన్నారు. అలాగే వృద్ధులు మరియు థైరాయిడ్ బిపి షుగర్ మొదలగు టెస్టులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితముగా చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ప్రైవేటు ల్యాబ్లలో చేయించుకోవడం కన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని తెలిపారు. ఇప్పుడు అన్ని రకాల టెస్టులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులతో దాడులు

**తాండూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :-**

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులతో దాడులు చేసి ఆరుగురు వ్యక్తులను కరణ్ కోట్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి చెప్పారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పేకాట స్థావరంగా మార్చుకున్న జోరి వీరేశం ఇంటివద్ద దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుంచి రూ 33 వేల 250 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. జోరి వీరేశం ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన నమ్మదిగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందంతో కలిసి ఆ ఇంట్లో సోదా చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించమన్నారు. పేకాట ఆడుతున్న వారిలో కొండ్ల నరేందర్,కులకర్ణి రాఘవేందర్, కురువ మల్లికర్జున్, సల్వా నర్సిములు,కుమ్మరి జగదీష్, బుట్ట వినోద్,లు పేకాట ఆడుతున్నట్లు గుర్తించమన్నారు. దీంతో పేకాట ముక్కలతోపాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఎన్ఎంఎస్ ప్రాక్టీస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓ



**సిర్గాపూర్ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్ తాండా ఎంపిపిఎస్ పాఠశాలను ఎంఈఓ నాగారం శ్రీనివాస్ సందర్శించి నేషనల్ అచీవ్ మెంట్ సర్వే ఎన్ఎఎస్ మూడవ తరగతి ప్రాక్టీస్ పరీక్షను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ...విద్యార్థులు చక్కగా రాసే విధంగా శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు ఆకుల స్వామిని అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు కూడా చాల ఆశించినంతగా 20/24 ఉండడం చాలా అభినందనీయమని, పాఠశాలలో విద్యాభివృద్ధి చక్కగా జరుగుతున్నట్లు పర్యవేక్షణలో తేలిందని అన్నారు.

## పొగ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబరు 30**

శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సికింద్లపూర్ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు పొగ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సికింద్లపూర్ పరిసర ప్రాంతంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వేస్ట్ పదార్థాలను డిసిఎంలో మరియు ట్రక్టర్ లో తీసుకొచ్చి సికింద్లపూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ సమీపంలో పారబోసి తగలబెట్టడంతో దాని నుండి వెలువడే పొగ దుర్వాసనతో లక్ష్మీనరసింహస్వామి గుడికి వచ్చే భక్తులకు,సమీప పొలాలలో ఉన్న రైతులు అవస్థలు పడుతున్నామని అన్నారు.సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోగలరని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పోలీసులు పని చేయాలి

- ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలి
- మట్కా, జూదం, మత్తు పదార్థాలలాంటి అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మహిళలు, వృద్ధులు చిన్నపిల్లల కేసులపై ప్రత్యేక చొరవ చూపాలి
- మల్టీ జోన్ ఐజిపి వి.సత్యనారాయణ




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలు మెచ్చే, నచ్చే విధంగా పోలీసు శాఖ పనిచేయాలని మల్టీ జోన్- 2 ఐజిపి వి.సత్యనారాయణ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా లో అకస్మాత్తుగా పర్యటించిన ఐజిపి వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులను, పెండింగ్ ఫైల్స్ గురించి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటించి, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను తెలుసుకొని వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, ప్రజలు మెచ్చే విధంగా, ప్రజలకు నచ్చే విధంగా పనిచేసి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచిపేరు తీసుకు రావాలని అన్నారు. ఇసుక, పిడిఎస్ బియ్యంలను అక్రమంగా తరలించిన, గంజాయి, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వెంటనే కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలవాటు ప్రకారం ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన రికార్డ్స్ నమోదు చేసి వెంటనే సస్పెక్ట్ షీట్స్ తెరవాలని ఆదేశించారు. జిల్లాలో పోలీస్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలని, ఫార్మ్ హౌస్ లు, రిసార్ట్స్ లలో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో సిసిటివిలను ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలపాలపైనా నిఘా పెట్టాలని తెలిపారు. సస్పెక్ట్, రౌడీ షీటర్స్ రోజువారీ కార్యాచరణ పైన పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని,అవసరం అనుకుంటే వారి రోజువారీ కార్యాచరణను జిడి ఎంట్రీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా పోలీస్ అధికారులు అందరూ కలసి పని చేయాలని, పోలీస్ అధికారులు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకొని, నేరస్థులకు శిక్ష పడే విధంగా పని చేయాలని తెలిపారు. అంతే కాకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలకు సంబంధించిన కేసులలో పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనిచేయాలని వారికి ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపను నిరోధించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపైనా కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పేకాట కేసులలో నేరస్థులు అయిన రఫీయోద్దీన్ , ప్రభాకర్ గుప్తా లకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆద్వర్యంలో కౌన్సిలింగ్ చేశారు. ఇద్దరి పైన సస్పెక్ట్ షీట్ నమోదుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్, పరిగి,తాండూర్ డిఎస్పి అధికారులు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్ ల ఎస్‌హెచ్ఓ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలి

**-నాయబ్ తహసీల్దార్ నాగజ్యోతి**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 30,(ప్రజాజ్యోతి)**

ప్రజలందరూ తమ బాధ్యతలు హక్కులపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని మూడుచింతలపల్లి మండలం నాయబ్ తహసీల్దార్ నాగ జ్యోతి అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఉద్దెమర్రి గ్రామం దళితవాడలో చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాల వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఇతరుల మనోభావాలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి మెహన్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలోమరుగుదొడ్లు నిర్మించిన మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి

**చేవెళ్ళ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న స్థితిని చూసి చేవెళ్ళ మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి మరుగుదొడ్లను నిర్మించారు. ఏం మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేశారు.సెప్టెంబర్ 30 సోమవారం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. మరుగుదొడ్ల నిర్మాణానికి సహాయం అందించిన దాత మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్, సుధాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.



# రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది





**- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .**

**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించడంతోపాటు, సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి రైతు సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తను డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మూడు సంవత్సరాల తక్కువ సమయంలోనే సొసైటీ బ్యాంకుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పేపర్లకు స్వస్తి చెప్పి సొసైటీలో అన్ని సేవలు కంప్యూటరైజ్ చేయడం జరిగిందని, సొసైటీ పై రైతులకు నమ్మకం కల్పించడం జరిగిందన్నారు. డీసీసీబీ బ్యాంకు టర్నోవర్ 600 కోట్ల నుంచి 2000 కోట్ల వరకు పెంచడం జరిగిందని, రైతులకు మరింతగా సేవలు అందించాలనే ఉద్దేశంతో త్వరలో లక్ష్మినారాయణపూర్ దగ్గర మరో నూతన డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. చైర్మన్ గా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు గోడౌన్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం జరుగుతుందని, అతి తక్కువ సమయంలోనే మూడు విడుతల్లో అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల లోపు 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. సాంకేతిక కారణాలతో, కొన్ని డాక్యుమెంట్స్ లో వివరాలు బ్యాంకు ఖాతాకు పోల్చితే లోపాలు వస్తుండటంతో కొంత మందికి రుణమాఫీ కాలేదన్నారు, త్వరలోనే ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గతంలో చాలా మంది ఎమ్మెల్యేలుగా పని చేశారు, వారు చేసింది శూన్యం. తాండూర్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా నాకు అవకాశం వచ్చింది, మీ అందరి ఆశీస్సులు, సూచనలతో ఈ దఫా కనివిని ఎరుగని రీతిలో తాండూర్ తో పాటు యాలాల మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, పి ఐ సి సి చైర్మన్ సురేందర్ రెడ్డి వైస్ చైర్మన్ వడ్డె రాములు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు మాజీ పి ఐ సి ఎస్ చైర్మన్ సిద్దురాలశ్రీనివాస్ డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు అమూర్తప్ప డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబారైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న గదరాజు చందు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవెరుగు గ్రామానికి చెందిన గదరాజు చందు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.సాంస్కృతిక నేపథ్యాలను వెలికి తీయాలనే తపనతో 'దొమ్మర కులస్తుల సంస్కృతిక- సాహిత్య పరిశీలన' అనే అంశం పై పరిశోధన పూర్తి చేసిన సందర్భంగా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.డాక్టరేట్ పొందిన గదరాజు చందును జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, కుటుంబ సభ్యులు, సాహితీకారులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అభినందించారు.

# పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**- 4 సెల్ ఫోన్లు, రూ. 83,740 ల నగదు స్వాధీనం**

**- సిఐ శంకర్ కుమార్**

**యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**



ఎకాట ఆడుతున్న ఓ స్థావరం వద్ద నలుగురు వ్యక్తులు పోలీసులచే పట్టుబడ్డారు. సోమవారం సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో నందివనపర్తిలో ఆదివారం సాయంత్రం దాదాపు 7 గంటల సమయంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు వారిపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారని అన్నారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లతో పాటు రూ. 83,740 ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.

# బిజెపి ప్రజా ప్రతినిధుల 24 గంటల రైతు హామీల సాధన దీక్ష

**-కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు హామీలతో అన్నదాతలను మోసం చేసిన తీరును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రజాప్రతినిధులు 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ఇందిరా పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు శిబిరంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు.